ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 17, సెప్టెంబర్ 2023 16 పేజీలు



2వ పేజీలో...

## కొందరు శిఖండి రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు

నాకు హైదరాబాద్‌లో తరహా సదుపాయాలు తీసుకురావాలనే తృష్ట ఉంది

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# కారు పార్టీతో కటీఫ్





## గులాబీకి గుడ్‌బై చెప్పేసిన తుమ్మల

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గులాబీ పార్టీతో తన అనుబంధాన్ని తెంచేసుకున్నారు. సహకరించినందుకు ధన్యవాదాలు.. పార్టీకి నా రాజీనామాను సమర్పిస్తున్నాను అంటూ ఏక వాక్య లేఖ ద్వారా బీఆర్ఎస్‌కు బైబై చెప్పారు. అందరూ ఊహించినట్లుగానే తుమ్మల శనివారం హస్తం పార్టీలో చేరిపోయారు. పాలేరు నియోజకవర్గం సీటుపై కాంగ్రెస్ అధిష్టానం నుండి స్పష్టమైన హామీ పొందిన తారువాతే ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్ వేదికగా తుమ్మల కాంగ్రెస్‌లో చేరగా వినాయక చవితి పర్వదినం అనంతరం జిల్లా వ్యాప్తంగా ఆయన అనుచరులు, అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



సహకరించినందుకు ధన్యవాదాలు అంటూ రాజీనామా లేఖ

ఖర్గే, సిద్ద రామయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

పాలేరు సీటుపై హామీ తరువాతే నిర్ణయం



2వ పేజీలో...



2లో...

ఇండియా కూటమి సాకుతో పొత్తు ధర్మానికి..

# కేసీఆర్ తూట్లు

బీజేపీకి దగ్గరయ్యేందుకే కమ్యూనిస్టులకు దూరం

అఖండ భారత స్ఫూర్తికి బీజేపీ విఘాతం

సనాతన ధర్మం అమలే దాని లక్ష్యం

బీజేపీ నుంచి దేశ రక్షణే కమ్యూనిస్టుల ధ్యేయం

సాయుధ పోరాట చరిత్ర వక్రీకరణ

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

ఖమ్మం, ప్రభాతవార్త

రాష్ట్రంలో తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ ఇండియా కూటమిలో ఉందనే పేరుతో కమ్యూనిస్టులతో పొత్తు ధర్మానికి బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తూట్లు పొడిచారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. బీజేపీ ప్రమాదకరంగా పరిణమిస్తున్న దశలో కమ్యూనిస్టుల సహాయంతో మునుగోడు ఎన్నికల్లో గట్టెక్కిన కేసీఆర్ ఆ విషయాన్ని మరిచారన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్



14వ పేజీలో...

సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు

## రూ. 13.50 కోట్లు విడుదల

రైతులలో వెల్లివిరిసిన ఆనందం

ఎమ్మెల్యే సండ్రను సన్మానించిన రైతులు



16వ పేజీలో...

## అధికారులతో కలెక్టర్ సమీక్ష

ఖమ్మం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః

ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 2వ ఎస్ఎస్ఆర్-2023పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... 2వ ఎస్ఎస్ఆర్-2023 ప్రక్రియ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు.



2లో...

కమ్యూనిస్టుల పోరాట ఫలితమే..

# విలీనం

చరిత్ర వక్రీకరిస్తున్న బీజేపీ

పాలకుల్లో పెరుగుతున్న అణచివేత ధోరణి

జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

మీడియా సమావేశంలో సిపిఐ నేత కూనంనేని

ప్రభాతవార్త, ఖమ్మం

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. బీజేపీ లాంటి మతతత్వ శక్తుల చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన

# కారు పార్టీతో కటీఫ్

(మొదటి పేజీ తరువాయి..)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్‌కు రాజీనామా లేఖను పంపించిన మరుక్షణమే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న తుమ్మల గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్న విషయం విధితమే. పాలేరులో ఓటమి తర్వాత బీఆర్ఎస్ అధిష్టానం తనతో అంటి ముట్టనట్లుగా ఉంటుండటంపై ఆయన తీవ్ర అసంతప్తితో రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడం, ఆ జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆ పార్టీతో తెగదెంపులకే తుమ్మలనిర్ణయించుకున్నారు. అనుచరుల ఒత్తిడి కూడా పెరగడంతో ఈ పరిణామాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో పాటు శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే స్వయంగా తుమ్మల ఇంటికి వెళ్లి మంతనాలు జరిపారు.

అయితే ఆది నుండి పాలేరు టిక్కెట్ కోసమే తుమ్మల పట్టుబడుతున్న నేపథ్యంలో అధిష్టానం నుండి స్పష్టమైన హామీ కూడా పొందిన తరువాత ఆఘమేఘాల మీద తుమ్మల చేరికకు కాంగ్రెస్ నేతలు ఏర్పాట్లు చేశారు. కాగా ముందుగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేయాల్సి ఉండటంతో పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌ను అడ్రస్ చేస్తూ నాకు సహకరించినందుకు ధన్యవాదములు.. పార్టీకి రాజీనామా ప్రకటిస్తున్నాను అంటూ శనివారం ఉదయమే రాజీనామా లేఖను పంపిన తుమ్మల అనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరే కీలక ఘట్టం పూర్తవడంతో వినాయకచవితి పర్వదినం అనంతరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయన అనుచరులు, అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

ఇందుకు సంబంధించి ఇప్పటికే చేరికల జాబితాతో పాటు రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

# ఇండియా కూటమి సాకుతో పొత్తు ధర్మానికి కేసీఆర్ తూట్లు

(మొదటి పేజీ తరువాయి..)

బలోపేతం అవుతున్న దృష్ట్యా బీజేపీకి దగ్గరయ్యేందుకు కమ్యూనిస్టులకు దూరమయ్యారని తెలిపారు. అసెంబ్లీలో నిన్ను రక్షిస్తా.. పార్లమెంట్‌లో నన్ను రక్షించు అనే రీతిలో బీజేపీ, బీఆర్ఎస్‌లు ఏకమవుతున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్‌తో కలిసి తమ్మినేని హాజరై ప్రసంగించారు. మునుగోడు ఎన్నికల ఆసరాతో తెలంగాణలో రాజ్యాధికారం కోసం బీజేపీ వ్యూహం పన్నిందని తెలిపారు. ఈ ప్రమాదాన్ని గుర్తించే కమ్యూనిస్టులు కేసీఆర్ విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్‌కు మద్ధతు ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తులోనూ ఈ పొత్తు ధర్మాన్ని కొనసాగించాలన్న కేసీఆర్ ఉన్న ఇండియా కూటమిలో కమ్యూనిస్టులు ఉన్నారనే సాకుతో తమకు దూరమయ్యారని తెలిపారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ప్రధానం కాదన్నారు. కేరళలో కాంగ్రెసతో కమ్యూనిస్టులు పోరాడుతున్న విషయాన్ని ప్రస్తావించారు.

**బీజేపీ అఖండ భారత స్ఫూర్తిని దెబ్బతీసే సిద్ధాంతం :**

అఖండ భారత పోరాట స్ఫూర్తిని దెబ్బతీసే సిద్ధాంతం బీజేపీదని పునరుద్ఘాటించారు. సనాతన ధర్మాన్ని వదలాలన్న ఉదయనిధి స్టాలిన్‌పై బీజేపీ సాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. సనాతన ధర్మం అంటే మనుధర్మం, కులధర్మం అన్నారు. భూమి సమస్య, సామాజిక అణచివేత, ప్రజాస్వామ్య హక్కుల హరింపుకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. ఈ సభలో సిపిఎం సీనియర్ నాయకులు పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, అఫ్రోజ్ సమీనా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్,కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే విలీనం

(మొదటి పేజీ తరువాయి..)

సాయుధ పోరాటం ఊసెత్తే హక్కు కమ్యూనిస్టులకు మినహా మరెవరికీ లెదన్నారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య, ఆ తర్వాత బందగి తన రాతలతో చైతన్య పరిచి శిక్షకు గురైన సోయబుల్లాఖాన్ వీరంతా ముస్లింలు అవునో కాదో తేల్చుకోవాలన్నారు. కమ్యూనిస్టుల సాయుధ పోరాట ఫలితంగానే 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని, మూడు వేల గ్రామాలు విముక్తి చెందాయన్నారు. బీజేపీ విముక్తి కానీ, కేసీఆర్ సమైక్యత కానీ ఓట్ల కోసం తప్ప ప్రజల కోసం కాదన్నారు. 2001 వరకు త్రివర్ణ పతకాన్ని గౌరవించని ఆర్ఎస్ఎస్ దాని ప్రధాన సంస్థ బీజేపీ సమైక్యత గురించి, దేశం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ ఉత్సవాలు, నినాదాల వెనుక కుట్ర దాగి ఉందన్నారు.నిజాం ప్రభుత్వం కంటే కాంగ్రెస్ వారే ఎక్కువ మంది కమ్యూనిస్టులను చంపారని ఆయన తెలిపారు. చనిపోయిన వారిలో ముస్లింలు కూడా ఉన్నారన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. సమైక్యత దినం ఎందుకో కేసీఆర్ చెప్పాలని సాంబశివరావు డిమాండ్ చేశ్వారు. ఖాసీంరజ్వీ స్థాపించిన ఎంఐఎం పార్టీని కొనసాగిస్తున్నారని, వారికి కోపం వస్తుందనే కేసీఆర్ తన పంథాను మార్చుకున్నారన్నారు. సమైక్య రాష్ట్రంలో గొంతు చించుకున్న కేసీఆరళ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్‌కు తెలంగాన ప్రజల కంటే తెలంగాణ ఓట్ల మీదే ప్రేమ ఎక్కువ అన్నారు. జమిలీ ఎన్నికలను సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. బలవంతపు జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సాంబశివరావు తెలిపారు. పాలకులు రాజ ధరానమని మరిచిపోతున్నారని, ప్రశ్నించే వారిని అణచివేస్తున్నారని ఆయన తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తున్నారని, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. కవిత కేసును ప్రస్తావిస్తూ అవినీతి విషయంలో విపక్షాలకో నీతి, అధికార పక్షానికి మరొక నీతిని పాటించడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. పొత్తులకు సంబంధించి సాంబశివరావు మాట్లాడుతూ పొత్తుల కోసం తాము వెంపర్లాడటం లేదని, సానుకూలంగా చర్చలు జరిగినప్పుడు తగు రీతిలో స్పందిస్తామన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జింతేందర్‌రెడ్డి, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

## -స్తంభాద్రి గణేష్ ఉత్సవ కమిటీ, నిర్వాహకులతో సమన్వయ సమావేశంలో పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూ భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ ప్రజలకు సూచించారు. ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నగరంలోని టీఎన్‌జీఓస్ ఫంక్షన్ హాల్‌లో స్తంభాద్రి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో వినాయక నవరాత్రి ఏర్పాట్లు, బందోబస్తుపై పోలీసు కమీషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో జరుపుకోనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు.



మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని, ఆ నిబంధనలను మండపం నిర్వాహకులు, కమిటీలు పాటించాలని సూచించారు. గణేష్ మండపంలో 24 గంటల పాటు విధిగా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, అంతే కాకుండా భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. గణేషన మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ప్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# కొందరు శిఖండి రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరం 12వ డివిజన్ నేతాజీ నగర్ నందు చెరుకుమళ్ళ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ప్లీజ్ ఒక్క సారి ఛాన్స్ ఇవ్వండి అన్నందుకే కర్ణాటక రాష్ట్రం వెనక్కి పోయిందని అన్నారు. కొందరు శిఖండి రాజకీయాలు చేస్తూ ఇక్కడ అభివృద్ధిని అడ్డుకుని, నగరాన్ని మళ్ళీ వెనక్కి నెట్టలని స్వార్ధ ప్రయోజనాల కోసం తిరుగుతున్నారని, అలాంటి వాళ్లకు మనం దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని, మనకి రాజకీయాలు, వ్యక్తులు అవసరం లేదని, అభివృద్ధి అవసరం అని అన్నారు. ఖమ్మం అభివృద్ధిపై నాకో ప్రణాళిక ఉందని, హైదరాబాద్‌లో ఉండే సదుపాయాలు తీసుకురావాలనే తృష్ణ ఉందని, కాబట్టే ఇన్ని కోట్ల నిధులు తీసుకువచ్చాను అని అన్నారు. విజ్ఞులైన మీరంతా ఆలోచనతో కనిపిస్తున్న అభివృద్ధికే ఓటు వేయాల్సిన అవసరం ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వంను బలపరచి తోడుగా నిలవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, చేరుకుమల్ల శ్రీనివాస్, దుద్దుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, వీరయ్య బాబు, మోతుక్కురి సత్యనారాయణ, గుర్రం భద్రం, దిరిశాల వెంకటేశ్వర్లు, వనమా లక్ష్మణరావు, రజనీ, భారతి తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో వినాయక చవితి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః

వీడీయోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో వినా యక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ... వినాయక చవితి హిందువులకు అతి ముఖ్యమైన పండగ అని పార్వతి పరమేశ్వరుల కుమారుడైన గణపతి పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె మానస, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ శ్రీనగర్‌లో వినాయక చవితి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః

శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో వినా యక చవితి పండుగ సంద ర్భంగా సకలాభీష్ట ప్రధాత అయిన వినాయకుని పుట్టిన రోజు వేడుక వినాయక చవి తిని విద్యార్థులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి గణపతి విగ్రహాలను చిన్నారులు తమ చిన్ని చిన్ని చేతులతో మట్టి ప్రతిమలను తయారు చేసి ఆ విగ్రహాలతోనే పూజలు జరిపి అందరికీ ఉండ్రాళ్ళు, కుడుములు పంచారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి, కొత్తపల్లి నీరజ, 13వ డివిజన్ కార్పొరేటర్ పాల్గొని మట్టి గణపతులను, కరపత్రాలను పంపిణీ చేసి విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు.

# వేప విత్తనాలతో సీడ్ గణపతి ప్రతిమల పంపిణీకి శ్రీకారం

## -మట్టి వినాయక మండపలకు ఉచిత పోలీస్ పెర్మిషన్, విద్యుత్ బిల్లు

## -రూ.4లక్షల చెక్కును విద్యుత్ ఎస్ఈకి అందజేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



సకల విఘ్నాలను తొలగిస్తూ, అన్ని ఆపదల నుంచి రక్షించమని మనం పూజించే గణపతిని విత్తన(అంకుర గణపతి) రూపంలో పూజలు చేయడం శుభ పరిణామం అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కమార్ అన్నారు. పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన విత్తన గణపతి ప్రతిమలకు ఉచితంగా పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రి పువ్వాడ స్వయంగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్తంబాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించే మండంపలకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పోలీస్ పర్మిషన్, విద్యుత్ చార్జీలు అందిస్తున్నామని అన్నారు. అందుకు పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.4లక్షల చెక్కును విద్యుత్ ఎస్ఈ సురేందర్‌కి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌జేసీ కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్‌లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, దండా జ్యోతి రెడ్డి, కురాకుల వలరాజ్, బీఆర్ఎస్ టౌన్ ప్రెసి డెంట్ పగడాల నాగరాజు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బొ మ్మ రాజేశ్వర్‌రావు, బత్తుల మురళి, స్తంబాద్రి ఉత్సవ సమితి నిర్వాహకులు గెట్యాల విద్యా సాగర్, కన్నం ప్రసన్న కృష్ణా, ములగుండ్ల శ్రీహరి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మీ ప్రసన్న, సాయి, కొల్లు పద్మ, ఆకుల మూర్తి, షకీన, విద్యుత ఏడీఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి: ఏసిపి రెహమాన్



వైరా,సెప్టెంబర్16,(ప్రభాతవార్త):
నిబంధనల ప్రకారమే గణేశ్ ఉత్సవాలను నిర్వహించాలని వైరా ఏసిపి రెహమాన్ అన్నారు. వైరా పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క ఉత్సవ కమిటీ వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల్లో డిజె అనుమతి లేదని, అదేవిధంగా 24 గంటలు విధిగా వాలంటీర్లు ఉండాలని, భక్తులకు క్యూలైన్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వినాయక ఉతనసవ భద్రతకు సమన్వయంగా పనిచేసూనత శాంతియుత వాతావరణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైరా సిఐ సాగర్, మధిర సిఐ వసంతకుమార్, మున్సిపాల్ మున్సిపాల్ పితాని వెంకటేశ్వర్లు, కొణిజర్ల, తల్లాడ, వైరా ఎస్సైలు సురేష్, శంకర్, మేడా ప్రసాద్, నీటిపారుదలశాఖ, విద్యుత్ అధికారులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన ర్యాలీ



పెనుబల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ పెనుబల్లి మండలంలో పార్టీలకతీతంగా శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. వియం. బంజర్‌లోని రింగ్ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్లబ్యాడ్జీలు ధరించి, నల్లజెండాలతో చంద్రబాబు అరెస్టును ఖండించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని మెమోరాండం అందజేశారు. వియం. బంజర్ రింగ్ సెంటర్ వరకు కొనసాగిన ర్యాలీ అనంతరం రింగ్ సెంటర్లో పలువురు మాట్లాడుతూ దేశంలోనే ఐటి రంగంలో హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలిపిన మేధావి చంద్రబాబు అని, ఎన్నో లక్షలాది కుటుంబాల్లో ఐటి నిపుణులను తయారుచేసి, విదేశాల్లో పలు అవకాశాలు పొందేలా ఐటి రంగాన్ని అభివృద్ధి పరిచిన ఘనత చంద్రబాబుదేనని చంద్రబాబు సేవలను కొనియాడారు. జగన్ కేవలం పదహారు నెలలు జైలు జీవితం అనుభవించారని, నాకు లాగే చంద్రబాబు కూడా జైలు జీవితం అనుభవించాలనే కక్ష సాధిస్తూ ఎటువంటి ఆధారాలు లేకుండానే సిఐడిను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం అండతో అక్రమంగా చంద్రబాబును అరెస్ట చేశారన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని కేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి రవి, ముత్తం సత్యనారాయణ, భూక్యా ప్రసాద్, మందడపు అశోక్‌కుమార్, తేళ్ళూరి నాగేశ్వరరావు, పొట్లపల్లి ప్రసాద్, ఎస్‌డి .బాబు, యలమర్తి నాగాంజనేయులు, మోరంపూడి బాబూరావు, చింతనిప్పు సత్యనారాయణ, ఆవిటి మారేశ్వరరావు, కోమటి ప్రసాద్, గుంటు ప్రసాద్, బాజిన్ని కృష్ణయ్య, ఓరుగంటి సత్యం, దూదిపాళ్ళ సురేష్, యలమర్తి శ్రీనివాసరావు, మరకాల వెంకటేశ్వరరావు, సాంబారు వెంకటేశ్వరరావు, ఏటుకూరి శ్రీనివాసరావు, బెల్లంకొండ చలపతిరావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, కొల్లి ప్రసాద్, తాళ్ళూరి శేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు చదువు సంస్కారం నేర్పుతుంది

### -మోటివేషనల్ స్పీకర్ ఎండి. నవాబ్‌పాషా



తల్లాడ, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)
కుటుంబంలో ఒకరు ఉద్యోగస్తులైతే అతని ప్రభావం కుటుంబం, బంధువులు, మిత్రులపై ఉంటుందని విశ్రాంత ఎంపిడిఓ , మోటివేషనల్ స్పీకర్ మహమ్మద్ నవాబ్‌పాషా అన్నారు. శనివారం కొటగిరి 12వ వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు నల్లమల్ల పుల్లయ్య, ఎంఈఓ ఎస్. దామోదర ప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ రంగారావు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం విద్యార్ధులకు మోటివేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవాబ్‌పాషా మాట్లాడుతూ విద్యార్ధులకు చదువు సంస్కారం నేర్పుతుందని, ఉన్నత స్థానాలకు ఎదగాలంటే కష్టపడి ప్రయోజకులు కావాలని అన్నారు. దివంగత కోటగిరి రంగారావు విద్యార్ధుల కోసం ఎనలేని కృషిచేశారని, రంగారావు తన తల్లి జ్ఞాపకార్థం జూనియర్ కళాశాలను కూడా స్థాపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తాళ్ళూరు రామారావు, సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు, ఇంఛార్జి హెచ్ఎం లగడపాటి మాధవి, డి. అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## నైజాం నవాబులను గద్దె దించిన చరిత్ర కమ్యూనిస్టులదే

### యాతాలకుంటలో జెండా ఆవిష్కరించిన సీపీఐ నేత



సత్తుపల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త):
తెలంగాణ సాయుధ పోరాటాలు నిర్వహించినటువంటి చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకే ఉందని, అలాంటి చరిత్రను వక్రీకరించి పోరాటంతో సంబంధం లేని బీజేపీ పార్టీ ఇది హిందూ ముస్లీం, పోరాటం అని చరిత్ర వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు బీజేపికి గోరి కడతారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హెచ్చరించారు. శనివారం సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో సాయుధ పోరాట యోధులు కొరసా జోగయ్య మరియు కొరస పెంటమ్మ స్థూపం వద్ద పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 11వ తేదీన ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం నిజామును గద్దె దించి తెలంగాణను భారత దేశంలో విలీనం కావడానికి పెద్ద ఎత్తున పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని గుర్తు చేశారు. మట్టి మనుషులను సైతం మాన్యులుగా తయారు చేసి చాకలి ఐలమ్మ , దొడ్డి కొమరయ్య, బందండి లాంటి ఎందరో మహానుభావులు సామాన్యులను సైనికులుగా మార్చి వీరోచితమైన సాయుధ పోరాటాలు నిర్వహించినటువంటి ఘనత కమ్యూనిస్టు పార్టీకే ఉందని అలాంటి చరిత్రను సబంధం లేని బీజేపీ పార్టీ చరిత్ర వక్రీకరిస్తే బీజేపికి ప్రజలు గోరి కడతారని హెచ్చరించారు. నైజాం నవాబులు ఆగడాలకు వ్యతిరేకంగా ప్రాణాలను లెక్కచేయకుండా సాగించిన పోరాటం అని ఇట్టి పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని, ఇట్టి పోరాటాన్ని కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా చేయకుండా ఎంఐఎం పార్టీని తెచ్చి సమైక్యత దినం అని పేరు పెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దందు ఆదినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, ఏఐటియుసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రామాంజనేయులు, సిపిఐ సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ల యోబు, యాతాలకుంట మాజీ సర్పంచ్ సవలం ప్రభాకర్, యాతాల శాఖ కార్యదర్శి కొరస వెంకటమ్మ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, మాధవి, బోడెమ్మ, వెంకమ్మ, సావిత్రి, రాజమ్మ, రామలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కాటేపల్లిని కలిసిన కొండూరు సుధాకర్



కల్లూరు, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త
సత్తుపల్లి నియోజకవర్గ పొంగులేటి శీనన్న బలపరిచిన కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ శనివారం కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్‌కుమార్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాటేపల్లి ఇచ్చిన విందును స్వీకరించారు. నేడు జరగబోయే కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు యాస వెంకటేశ్వరరావు, మాజీ వార్డు మెంబర్ లక్ష్మణ్, మాజీ వార్డు మెంబర్ మహబూబ్, పెద్దకోరుకొండి అభిలాష్, వెంగళ సురేష్, యం. నాగరాజు, బసవ శ్రీకాంత్, నేపాల్ శ్రీను, బోదుమల్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుక్కల దాడిలో చిన్నారులకు తీవ్రగాయాలు





ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, (ప్రభాతవార్త16:
కుక్కలు దాడి చేసిన సంఘటనలో ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలైన సంఘట శనివారం,22,23 వార్డుల పరిధిలో చోటు చేసుకుంది.పాఠశాల నిమిత్తం బయటికి వచ్చిన ముస్కాన్,లపై కుక్కలు దాడి చేసి తీవ్రంగ గాయపడ్డారు.అవి దాడి చేసే సమయంలో కేకలు వేయటంతో చుట్టు ప్రక్కల ఉన్నవారు పరిగెత్తుకొని వచ్చి చిన్నారులను రక్షించారు.అప్పటికే ఇద్దరు చిన్నారులు విచక్షణ రహితంగా గాయాలు చేయగా తీవ్ర రక్తస్రావం అయింది.హుటాహుటినఇద్దరిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఈ దాడి సంఘటన చోటు చేసుకున్న కొద్ది గంటల్లోనే 22వ వార్డు పరిధిలోని హరిజన బస్తీలో చంద్రయ్యఅనే వృద్ధుడిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగ గాయం చేశారు.ఈ సంఘటన చూసిన పట్టణ వాసులు తీవ్ర భయాందోళనకు గుర్యయారు.కుక్కల నివారణకోసం మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదిఇలా ఉండగ కుక్కల దాడిలో గాయపడిన చిన్నారులను,వృద్ధుడిని మున్సిపల్‌చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరావు పరామర్శించారు.కుక్కల నివవారణ కోసం ఇప్పటికే కొన్ని కార్యక్రమాలను నిర్వహించటం జరిగింది,మరోసారి వీటి నివారన కోసం పాటుపడతామన్నారు.

### అన్నారుగూడెం పాఠశాలలో వంట షెడ్డు ప్రారంభం



తల్లాడ, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, సీతారామపట్నం గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు వాసిరెడ్డి దయానంద్ మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి రూ. 50 వేలతో వంట షెడ్డును నిర్మించగా శనివారం షెడ్డును ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ మారెళ్ళ మమతలు ప్రారంభించారు. వర్షాకాలంలో పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన తయారీకి ఇబ్బందిని తీర్చిన దాతను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. బోడేపూడి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో ఈ సహకారాన్ని అందించినట్లు ఈ సందర్భంగా దాత దయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్. దామోదర్ ప్రసాద్, పాఠశాల హెచ్ఎం బి. రమేష్, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, ఎంఎం. రాజకుమారి, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్‌కు రుణపడి ఉంటాం : నాయిబ్రాహ్మణులు

**-ఘనంగా ప్రపంచ**

**క్షౌరవృత్తిదారుల దినోత్సవం**

*సారపాక, ప్రభాతవార్త ::*

శనివారం ప్రపంచ క్షౌరవృత్తిదారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ నాయిబ్రాహ్మణ సంఘం బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నాయిబ్రాహ్మణులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత నాయిబ్రాహ్మణులకు ప్రతి నెల 250 యూనిట్లు కరెంటు ఉచితంగా అందజేయడమే కాకుండా చేతి వృత్తుల వారికి సహాయం కింద రూ.1లక్ష సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు తాము ఎల్లప్పుడూ రుణపడ ఉంటామని తెలియజేశారు.



అదేవిధంగా నాయిబ్రాహ్మణుల్లో ఇల్లు లేని పేదలకు ప్రభుత్వ, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. సంఘ అధ్యక్షుడు ఉప్పెర్ల సీతారాములు, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహారావు, వైస్.ప్రెసిడెంట్ నంద్యాల ఏడుకొండలు, కార్యదర్శి వల్లోజు శ్రీను, కోశాధికారి దడిగల నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు ఉప్పెర్ల అన్నారావు, ఆర్గనైజర్లు రమణయ్య, నాగయ్య, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం రహదారి మరమ్మత్తులు చేపట్టాలి

**-గుంతల రహదారిపై తరుచూ ప్రమాదాలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అచ్యుతాపురం గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరి గుంతలమయంగా మారడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు సంబవిస్తున్నాయి. ఆ రహదారి గుండా వెళ్ళే గ్రామస్తులు వాహనదారులు అనేక ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారు. మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న అచ్యుతాపురం గ్రామానికి వెళ్ళే రహదారిని నూతన నిర్మాణం చేపట్టాలని ఆ గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా అధికారులను వేడుకుంటున్నారు. కానీ ఆ రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడం వల్ల తరుచూ ప్రమాదాలు సంబవిస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి అచ్యుతాపురంకు వెళ్ళే నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా ఆ గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జడ్పీటీసీ శ్రీలత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం పరిధిలోని సోంపల్లి గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడకం రాజారావు, బోరెం బక్కారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బర్ల జోగయ్యులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ .. గత నెల రోజులుగా బూర్గంపహాడ్, నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం, పినపాక పట్టీనగర్, సారపాక, సారపాక పట్టణంలోని గాంధీనగర్, భాస్కర్‌నగర్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన ముర్రం పుల్లయ్య (42) అనే వ్యక్తి పురుగుమందు సేవించి శనివారం మృతిచెందాడు. మృతుడు పుల్లయ్య మద్యానికి బానిస అయ్యి వ్యవసాయ పనులు కూడా చేయకుండా తిరుగుతుండడంతో భార్య పార్వతి త్రాగుడు మానేయాలని మందలించగా మనస్థాపం చెందిన పుల్లయ్య ఇంట్లో ఉన్న పురుగు మందును త్రాగగా కుటుంబసభ్యులు అతనిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేస్తుండగా చికిత్స పొందుతూ పుల్లయ్య మృతిచెందాడు. పుల్లయ్య భార్య ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పార్లమెంట్ సమావేశంలో

# మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలి

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధిష్టానం ఆదేశాల మేరకు శనివారం బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మహిళా బిల్లును ఈ పార్లమెంట్ షమావేశంలో తీర్మానం చేయాలని పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, మండల అధ్యక్షుడు అరికెల్ల తిరుపతిరావు మాట్లాడుతూ .. ఎన్నో సంవత్సరాలుగా అనుమతికి నోచుకోని మహిళా బిల్లును ఈ పార్లమెంట్ సమావేశంలోనే ప్రవేశపెట్టి తీర్మానం చేసి బిల్లు పాస్ చేయించాలని బిజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రత్నం రమాకాంత్, చింతాటి చిట్టిబాబు, ఎం.డీ.నవాబ్, నర్ర రాము, జాయింట్ సెక్రటరి బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, మహిళా సెక్రటరి ములకలపల్లి మదారి, మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత, మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.డీ.మైధిలిబేబి, యూత్



డివిజన్ నాయకులు మల్లెల లోకేష్, యూత్ మండల అధ్యక్షుడు గాడి విజయ్, సెక్రటరి ఆవుల వెంకట్, కోశాధికారి మాచినేని భాను, కనకదుర్గ అమ్మవారి చైర్మన్ చిర్మన్ చింతడి రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొప్పుల శ్రీనివాస్, సెక్రటరి కాపుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పెద్దినేని శ్రీనివాస్, నక్క ప్రసాద్, చాట్ల రవికుమార్, కోటయ్య, ఎస్కె మస్తాన్, ఉద్యమ నాయకుడు కొండి ముక్కల సాయిబాబు, దాలమ్మ, మరియమ్మ, లక్ష్మి, 1వ వార్డు అధ్యక్షులు మామిళ్ళ రాంబాబు, 11 వార్డు అధ్యక్షులు ఒగ్గు రమణా, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి మహిళ బిల్లులు పార్లమెంట్‌లో ఆమోదించాలని మెమోరాండం అందజేశారు.

## అంబేద్కర్ సెంటర్‌లో గుంతలను పూడ్చాలి - కేవీపీఎస్



*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. గుండె రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాట్లాడుతూ .. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ప్రమాదాల నిలయంగా మారిందని, నిత్యం రద్దీగా ఉండే ఈ సెంటర్ గత మూడు నెలల క్రితం నాసిరకం రోడ్డు వేడం వలన పెద్ద పెద్ద గుంతలు పడటం వలన ప్రమా దాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ సిగ్నల్ వేసినప్పుడెల్లా ఆ గుంతలు తప్పించ బోయి ప్రమాదానికి గురవ్వ డం జరుగుతుందని, అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేసి ప్రమాదాన్ని నివారించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్, జిల్లా నాయకులు తంబళ్ళ కృష్ణార్జునరావు, పట్టణ కమిటీ సభ్యులు చీడెం సాగర్, టీ.నరసింహారావు, మాణిక్యం, కొప్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు తోపుడు బండ్లు వితరణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు బంధన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మండలంలోని ఒంటరి, పేద మహిళలకు కూరగాయలు, పండ్లు, ఎండు చేపలు, ఇస్త్రీ, పునుగుల బండి మొదలగు వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా 20 మందికి తోపుడు బండ్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా బంధన్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ దీప్‌దాస్, కో.ఆర్డినేటర్ ఉత్తమర్జీ, భూక్యా కుమార్, దూలేందర్ మాట్లాడుతూ .. ఒంటరి మహిళలు ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ వాళ్ల కుటుంబాన్ని పోషించుకునేందుకు వీలుగా జీవన ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఎస్‌సీ సభ్యులు ఎస్కె అబ్దుల్‌అలీ, గ్రామపెద్దలు ఆ సంస్థ ప్రతినిదులు సందీప్, రాజులు, లబ్దిదారులందరూ పాల్గొన్నారు.

## సీతమ్మప్రాజెక్టు పేరుతో నిమజ్జనాలు అడ్డుకోవడం సరికాదు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో గోదావరి నది వద్ద సీతమ్మసాగర్ ప్రాజెక్టు పేరు చెప్పి గణేష్ నిమజ్జనాలకు అనుమతి లేదని అధికారులు అడ్డుకోవడం సరికాదని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి అన్నారు. పర్ణశాల గోదావరి వద్ద పుష్కరఘాట్‌ల సమీపంలో 10 శాతం పనులు కూడా జరగలేదని ఆమె గుర్తుచేశారు. ఎన్నో సంవత్సరాలుగా సుదూర ప్రాంతాల నుండి గణేష్ నిమజ్జనం కోసం భక్తులు పర్ణశాల తరలి వస్తుంటారని, అటువంటి ఆనవాయితీని అధికారులు అడ్డుకోవడం సరికాదని ఆమె అన్నారు. పర్ణశాల గ్రామంలో గణేష్ నిమజ్జ నాలు నిర్వహించుకునేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని, సహృదయంతో ఆలోచించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదే:కూనంనేని

## త్యాగధనుల పోరాట ఫలితమే తెలంగాణాలో స్వేచ్ఛ

*బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

భూమి కోసం, భుక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులది పోరాట చరిత్ర అని. ఇవాళ తెలంగాణ పేరు చెప్పుకున్న పార్టీలది ఓట్ల చరిత్ర అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ గ్రామంలో చూసినా పోరాట స్మృతులే మిగిలి ఉన్నాయన్నారు. అనేక మంది త్యాగాల ఫలితమే తెలంగాణలో స్వేచ్ఛకు కారణమైందని అన్నారు. శనివారం సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చిరునోముల, గోవిందాపురం (ఎల్), లక్ష్మీపురం, బ్రాహ్మణపల్లి గ్రామాలల్లో సిపిఐ జిల్లా నాయకలతో కలిసి కూనంనేని విస్తృ తంగా పర్యటించారు. ఈ సందర్భంగా గోవిందాపురంలో అప్పట్లో ఒకే చితిపై ఏడుగురిని దహనం చేసిన అమరుల స్మృతి చిహ్నానికి కూనంనేని, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, జమ్ముల జితేందర్ రెడ్డి, స్థానిక పిపిసిఎస్ అధ్యక్షులు, సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రం తదితరులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అదే గ్రామంలో సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన తమ్మారపు గోవిందు, తమ్మారపు భద్రయ్య, వెంకట కోటయ్య, కొత్తపల్లి కృష్ణ స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు రాలేదని, అప్పటి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలిఖాన్



స్వతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకున్నారన్నారు. అపుడు కమ్యూనిస్టు యోధులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. కమ్యూనిస్టుల సాయుధ పోరాట ఫలితంగా నిజాం సైన్యాలు ఓటమి దశలో ఉన్న సమయంలో ఒక్కరహస్య ఒడంబడిక అప్పటి ప్రభుత్వానికి నిజాంకు కుదిరిదని, అందులో భాగమే పటేల్ సైన్యాల డ్రామా అని అన్నారు. పటేల్ సైన్యాలను పంపిన తర్వాత ఎక్కువ మంది కమ్యూనిస్టులు మరణించారని, ఇది చరిత్ర కాగా దానిని పటేల్ పేరుతో బిజేపి వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే భారత దేశపు నడిబొడ్డున నిజాం రాజ్యం మరో కాశ్మీరులా రగులుతుండేదన్నారు. బిజేపి చెప్పే హిందు, ముస్లిం తగదా ఇక్కడి ప్రజలు నమ్మబోరన్నారు. కాంగ్రెస్ సైతం తెలంగాణ పోరాటంపై చిత్తశుద్ధి లేదని, కమ్యూనిస్టులు పేదలకు పంచిన భూమిని తిరిగి వశపరుచుకుని అనేక మందిని అత్యంత దారుణంగా చంపేశారని సాంబశివరావు తెలిపారు. కేసిఆర్ కపట నాటకాలను ఐకాన్‌గా మారరని అన్నారు. సమైక్యత దినం ఎందుకు జరుపుతున్నారో అపుడు తెలంగాణ విలీన దినం ఎందుకు జరపాలని డిమాండ్ చేశారని ప్రజలకు చెప్పాలని



సాంబశివరావు డిమాండ్ చేశారు. నాటి త్యాగధనుల వారసులుగా పోరాటాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. చిరునోములలో సాయుధ పోరాట యోధుడు రావెళ్ల జానకి రామయ్య స్మారక స్థూపానికి భాగం హేమంతరావు, పోటు ప్రసాద్, తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, యంగల ఆనందరావులు పూలమాలలు వేసి నివాళ్లరినపంచారు. అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామంలో తెలంగాణ పోరాట వీరుల స్మారక స్థూపానికి కూనంనేని పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. జెర్రిపోతుల రాజారత్నం, కొంగర అప్పయ్య స్మారకస్థూపాల వద్ద నివాళ్లర్పించిన అనంతరం సభలో బాగంహేమంతరావు, పోటు ప్రసాద్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, పావులూరి మల్లిఖార్జున్, పగిడిపల్లి ఏసు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, కొంగర రామారావు, జక్కా నాగభూషణం, పారుపల్లి నర్సింహారావు, జక్కుల రామారావు, జోగారావు, చందు, అకెన పవన్, పారుపల్లి రాకేష్, ఏనుగు రవికుమార్, వంగల నర్సింహా, కొండలరావు, ఎంపిటిసి సభ్యులు సిపిఎం నాయకుల జొన్నలగడ్డ సునీత, ఏడునూతల లక్ష్మణ్‌రావు, చంద్రయ్య తదితరులు

# మధిరలో 'తెదేపా' నిరసన ప్రదర్శన విజయవంతం

## -చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించిన నాయకులు

*మధిర,సెప్టెంబర్16ప్రభాతవార్త*

ఎపి మాజీ సిఎం తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు అక్రమఅరెస్ట్‌ను ఖండిస్తూ ఆపార్టీ ఇచ్చిన పిలుపులో బాగంగా శనివారం పట్టణంలో భారీ నిరసనర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని శాంతిథియేటర్ ప్రాంతం నుండి ప్రధానవీధుల మీదుగా అంబేద్కర్‌సెంటర్ వరకు సాగిన ఈర్యాలీలో పెద్దఎత్తున నాయకులు,వివిధ గ్రామాల నుండి అభిమానులు, సానుభూతి పరులు 'సేవ్‌డెమోక్రసి','విఆర్‌విత్‌యూ సిబిఎన్' నినాదాలతో కూడిన ప్లకార్డులు,పార్టీజెండాలు



ప్రదర్శిస్తూ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆపార్టీ ఖమ్మంపార్లమెంటరీపార్టీ ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు, రాష్టనాయకుడు చేకూరిశేఖర్‌బాబు, బిఆర్‌ఎస్‌నాయకుడు,కౌన్సిలర్ మల్లాదివాసు తదితరులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను దిగజార్చుతూ చట్టాన్ని గుప్పిట్లోపెట్టుకుని ఎపి సిఎం వైఎస్.జగన్‌చేస్తున్న నిరంకుశ విధానాలను తీవ్రంగా ఖండించారు. రాజకీయ కుట్రలకు పాల్పడుతూ తెలుగుదేశంపార్టీ అధినేతపై తప్పుడు కేసులను పెట్టి జైలుకుపంపడం పైశాచికరాజకీయనిరంకుశత్వ పోకడలకు నిదర్శనమన్నారు. ఎపిలో జరుగుతున్న ప్రజాస్వామ్య,రాజ్యాంగవ్యతిరేక విధానాలు దేశభవిష్యత్‌కు పెనుముప్పుగా పేర్కొన్నారు. ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు రాజకీయాలకు అతీతంగా ఖండించాల్సిన అవసరం ఉన్నదన్నారు. పెద్ద ఎత్తున్న చంద్రబాబుకు అనుకూల నినాదాలతో సాగిన ఈర్యాలీలో యువత మోటారుసైకిళ్ళతో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెదేపానాయకులతో పాటు బిఆర్ఎస్‌కు చెందిన మండల పట్టణ నాయకులు,కౌన్సిలర్‌లు, వివిధ గ్రామాలకు చెందిన భారస నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు

## -పాల్గొన్న జడ్పీఛైర్మన్ 'లింగాల'

*మధిర,సెప్టెంబర్16ప్రభాతవార్త*

మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు గాను రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకనిధుల కింద విడుదల చేసిన రూ.30కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శనివారం భూమిపూజలు చేసారు. మున్సిపల్‌ఛైర్ పర్సన్ మొండితోకలత ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమాల్లో జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ ముఖ్యఅతిధిగా హాజర య్యారు. 18,19వవార్డుల్లో సిసిరోడ్ల నిర్మాణాల కు భూమిపూజలు చేసారు. కొత్తగా మంజూరైన గిరిజనభవనానికి శంకుస్థాపన చేసారు.



20వార్డులో డ్రైనేజీ,సిసిరోడ్డు పనులకు భూమిపూజలు చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతే మధిర మున్సిపాలిటీలో అభివృద్ధి జరుగుతున్నదన్నారు. ప్రత్యేకించి సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్,పువ్వాడ అజయ్‌కుమార్‌లు మధిర పై ప్రత్యేక దృష్టిసారించి ప్రజాఅవసరాలతో పాటు పట్టణాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ రమాదేవి, ఎఇ నరేష్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు,నాయకులు పాల్గొన్నారు.




## గ్రామాలకు నిధులు మంజూరు చేయండి

*బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*



మండలంలోని ఆళ్లపాడు, గోవిందాపురం గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై తెలంగాణ సిఎల్‌పి నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని దృష్టికి తీసుకెళ్లారు. ఆళ్లపాడు, గోవిందాపురం గ్రామశాఖ అధ్యక్షులు బుంగం రాములు ఆదేశాల మేరకు శనివారం మధిర క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన నందిని భట్టి విక్రమార్కతో మాట్లాడి నిధులు మంజూరి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనకల్ బిసి సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కందుల పాపారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని, కాంగ్రెస్ నాయకులు బాగం నాగేశ్వరరావు, ఆళ్లపాడు గ్రామశాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల రమేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



*బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ప్రత్యేకసమావేశాల్లో ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పిఎస్ మండలాధ్యక్షులు మంద ఆశోక్ మాదిగ అన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పిఎస్ రిలే దీక్షలు శనివారానికి ఆరోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకా నాగరాజు మాదిగ మాట్లాడుతూ 30 ఏండ్ల ఉద్యమ చరిత్రలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ఎవరి జనాభా దామాష ప్రకారం వారికి వాటా చెందాలని కోరుతున్నామని, ఇంకొకరి వాటా తమకు పంచాలని అడగడం లేదన్నారు. ఎస్సీలలో ఉన్నటువంటి ఉమ్మడి రిజర్వేషన్లు ఎబిసిడిలుగా వర్గీకరించి 59 ఉప కులాలకు సమ న్యాయం చేయాలని ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌సి సీనియర్ నాయకలు మంద ప్రకాశ్ మాదిగ, తాటికొండ వెంకట రత్నం మాదిగ, కంచర్ల ప్రభాకర్ మాదిగ, తోటపల్లి చిన్నసైదులు మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రికంటి గంగాధర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు దేవపంగి మధు మాధిగ, తాళ్లూరి ప్రకాశం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మట్టివిగ్రహాలే పూజార్హం
## -విగ్రహాలను పంపిణీచేసిన 'శీలం'

*మధిర,సెప్టెంబర్16ప్రభాతవార్త*



కాలుష్యరహితమైన మట్టివిగ్రహాలను వాడి పూజలను నిర్వహించడమే సాంప్రదాయంగా మంచిదని భరత్‌విద్యాసంస్థల అధినేతలు శీలంవెంకటరెడ్డి,విద్యాలత పేర్కొన్నారు. శనివారం విద్యాసంస్థల ఆవరణలో విద్యార్థులకు మట్టివిగ్రహాల (ప్రతిమల) తయారీ,పంపిణీని వారు ప్రారంభించారు. సంస్కృతి సాంప్రదాయాలతో మిళితమైన మన పండుగలలో ప్రధానంగా వినాయకచవితి విశిష్టమైనదన్నారు. వినాయకుని విగ్రహాలను ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో పూజించడం తద్వారా సమాజంలో సామరస్యాన్ని ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. మట్టివిగ్రహాలను, ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు నవరాత్రులలో పూజకు ఉన్న ప్రాధాన్యత,సకల్పం నెరవేరుతుందని అన్నారు. ఈకార్యక్రమంలోప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు,డీన్ రవీందర్‌రెడ్డి,స్రవంతి తదితరులున్నారు.




## డివిజన్‌లో ప్రబలుతున్న వ్యాధులను నివారించాలి

చర్ల, ప్రభాతవార్త :




భద్రాచలం డివిజన్‌లో ప్రబలుతున్న వ్యాధులను నివారించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ డిమాండ్ చేశారు. శనివారం చర్లలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. వివిధ రకాల వ్యాధులు, ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రజలను తీవ్రంగా బాధిస్తున్నాయని, ప్రాణభయంతో హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారని, పేదలకు ఆదాయాలు లేకపోవడం వలన ఉన్న ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుందని అన్నారు. కావున వ్యాధులు నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయాలని, దోమ తెరలు పంపిణీ చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలు చేపడతామని అన్నారు. జిల్లా నాయకురాలు కెచ్చెల కల్పన, సాయన్న, వీరభద్రం, శాంతి, సుజాత, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి మహిళలకు, వితంతువులకు బంధన్ చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ఒంటరి మహిళలు, వితంతువులకు ఐటీసీ బంగారు భవిష్యత్తు బంధన్ సంస్థ ఆర్థిక చేయూతను అందించింది. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో బంధన్ ప్రోగ్రాం అధికారి దీపక్, తూరుబాక బ్రాంచ్ మేనేజర్ ఈ.నర్సింహ, ఏరియా కో.ఆర్డినేటర్ ఉత్తమ్‌నరజిత్ సమక్షంలో ఒంటరి మహిళలు, వితంతువులు, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు బంధన్ సంస్థ ద్వారా కిరాణా షాపు, రెడీమేడ్ డ్రెస్ షాపు, టైలరింగ్ షాపు నడుపుకునేందుకు ఆర్థిక సహాయాన్ని అందించారు. తూరుబాక, నర్సాపురం, దంతెనం, రేగుబల్లి, నడికుడెం గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 26 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 8,400ల చొప్పున మొత్తం రూ. 2,18,400ల విలువ గల సామాగ్రిని దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి చేతులమీదుగా మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేసులక్ష్మి మాట్లాడుతూ .. ఐటీసీ బంగారు భవిష్యత్తు బంధన్ సంస్థ నిరుపేదలకు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పూజారి కృష్ణవేణి, పూజారి మోహన్‌రావు, ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, బంధన్ సంస్థ సిబ్బంది ఎస్. అన్వేష్, కే.వీరస్వామి, బి.నాగేంద్రబాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, గ్రామస్తులు కణితి భద్రయ్య, వందవాసు రామవరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలోని ఆదివాసీ గ్రామమైన మాదన్న గుంపులో శనివారం కరకగూడెం ఆర్వేద వైద్యులు డా. కుమార స్వామి ఆధ్వర్యంలో ఉచిత ఆయు ర్వేద వైద్య శిబిరా న్ని నిర్వహించారు. ఈ శిబిరంలో జలుబు, దగ్గు జ్వరం,చర్మ వ్యాధులకు చెందిన 100 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ప్రజలకు ఆరోగ్య సూత్రాలను తెలిపి దీర్ఘకాలిక వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాని సూచించారు.దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద వైద్యంతో పరిష్కారం దొరుకుతుందని ఆయుర్వేద మందులను విరివిగా వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఎన్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారోత్సవ సభను విజయవంతం చేయండి

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలంలో సెప్టెంబర్ 17వ తేదీన జరిగే వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభను విజయవంతం చేయాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు కార్యకర్తలకు, రైతులకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఉన్న సీపీయం పార్టీ కార్యాలయంలో యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ .. భద్రాచలంలో జరిగే సాయుధ పోరాట వారోత్సవ సభకు ముఖ్యఅతిధిగా సీపీయం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని, సీపీయం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సారపాక నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. బిజేపీ ప్రభుత్వం విమోచన దినం అని చరిత్రను వక్రీకరిస్తుందని, రానున్న రోజుల్లో ప్రజలు బిజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో సీపీయం పార్టీ గెలుపుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు కొండపల్లి శ్రీధర్, మర్మం చంద్రయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, యాసా నరేష్, నిమ్మల మధు, సోయం వీరాజు, బొల్లి సత్యనారాయణ, సరియం ప్రసాద్, కొమరం చంటి, మడకం మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

కొడకండ్ల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని జీపీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర బంజార శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో వలువురికి కళ్యాణలక్ష్మీ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అంది యాకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, మండలపార్టీ ఉపాధ్యక్షుడు ఎండి.ఆసిఫ్, ఉపసర్పంచ్ రమేష్, నాయకులు దూలం సతీష్, కార్యదర్శి గంట శ్రీను పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని రామవరం గ్రామంలో పేదల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అనేక సంక్షమ పథకాలు అమలు చేస్తుందని మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ అన్నారు. మంత్రి దయాకర్‌రావు సహకారంతో లబ్ధిదారులు బొమ్మగాని వసంత, మౌనిక, వోర్స్ కవిత, నందిని, మచ్చ ఎల్లమ్మ, మమతలకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేశ్, ఎంపీటీసీ చెంచు మణెమ్మ రాజిరెడ్డి, రైతుసేవా సహకార సంఘం వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, ఉపసర్పంచ్ తండా రేణుక, అంజనేయులు, గ్రామపార్టీఅధ్యక్షులు యాకూబ్, నాయకులు శ్రీను పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి

**ఈ నెల 17ను సమైక్యతా దినోత్సవంగా ఏ విధంగా పేర్కొంటారు**

**నిజాంను, కాసీం రజ్వీని ని కాపాడిన పటేల్ వియోచన కల్పించారా**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు**



చింతకాని, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంఐఎంకు లొంగి ఈ నెల 17ను సమైక్యతా దినంగా ప్రకటించారని, కేసీఆర్‌కు ధైర్యం ఉంటే తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవంగా గుర్తించి అధికారికంగా ఉత్సవాలు జరపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోదులు తాళ్ళపల్లి రాములు విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశానికి 1947 ఆగస్టు స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చిందని హైదరాబాద్ సంస్థానంలో నిజాం పీడ తొలగకపోవడం వల్లనే సీపీఐ తెలంగాణ సాయుధ పోరాటానికి యూనియన్ సైన్యాలు లొంగిపోయారని, అప్పటికే తెలంగాణాలోని భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు గ్రామాలను వదిలి పట్టణాలకు వలస వెళ్ళారని తెలిపారు. సీపీఐ ఆధ్వర్యంలో 3వేల గ్రామాలను విముక్తి చేయడం, 10లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందని, ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని అన్నారు. అంతటి మహత్తర పోరాటం ప్రపంచంలోనే ఎక్కడా జరుగలేదని, నేడు సాయుధ పోరాటాన్ని పక్కదారి పట్టించేందుకు బీజేపీ , బీఆర్ఎస్‌లు ప్రజలను మభ్యపెడుతున్నాయన్నారు. బీజేపీ చెబుతున్నట్లుగా పటేల్ ప్రభుత్వం విమోచన చేస్తే ప్రజలపై అకృత్యాలకు పాల్పడిన శత్రురాజు నిజాంక రాజ్ ప్రముఖ్ బిరుదు ఎందుకు ఇచ్చి ఏటా రూ. కోటి భరణం ఎందుకుఇచ్చారని కాసీం, రజ్వీని పాకిస్తాన్‌కు పారిపోయేందుకు అవకాశం ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. సాయుధ పోరాటాన్ని బీజేపీ నాయకులు హిందూ, ముస్లీంల గొడవగా చిత్రీకరిస్తున్నారని, అసలు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలోనే ముఖ్దుం మొయినుద్దీన్ ఉన్నారని, ఆ పోరాటంలో షేక్ బందగీ, షోయాబుల్లాఖాన్ లాంటి ఎందరో ముస్లీంలు చనిపోయారన్నారు. చింతకాని మండలం సాయుధ పోరాటానికి దన్నుగా నిలిచిందని ఈ పోరాటం లో మండలానికి చెందిన తమ్మినేని బుచ్చయ్య, సామినేని గోపయ్య, మడుపల్ల వీరాస్వామి, చావా సాంబయ్య, తుళ్ళూరు నర్సింహయ్య, సీతారామయ్య, మట్టా వెంకులు, మద్దినేని కోటయ్య, బత్తుల అప్పయ్య తదితరులు పాల్గొన్నారన్నారు. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాయుధ పోరాటం పేరెత్తకుండా ఎంఐఎంకు భయపడి సెప్టెంబర్ 17న సమైక్యతా దినోత్సవం పేరుతో వేడుకలు జరుపుతున్నారని, కేసీఆర్ కు ప్రజలపై ప్రేమ ఉంటే తెలంగాణ విలీన దినోత్సవం పేరుతో అధికారికి ఉత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే సాయుధ పోరాటాన్ని వక్రీకరించి అవమానించినట్లుగానే భావిస్తామని చెప్పారు. ఆ పోరాటంలో అసువులు బాసిన కమ్యూనిస్టు వీరులను గుర్తించి గౌరవించాలని, ఎంఐఎం ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. హైదరాబాద్‌కు వస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా దీనిని భూస్వాములపై జరిగిన పోరాటమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, జిల్లా సమితి సభ్యులు పగిడిపల్లి యేసు, దూసరి గోపాలరావు, అల్లూరి మహేష్, మండల నాయకులు పదిమలా వెంకటనర్సయ్య, లక్కిరెడ్డి, తాళ్లూరి యాదగిరి, రమేష్, జానకిరాములు, జాన్, విజయ్, రమేష్, కోటయ్య, పుల్లాసాహెబ్, శాఖ కార్యదర్శి తాళ్ళపల్లి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

**-పండుగ సమయాల్లో దూరప్రాంతాలకు వెళ్ళే వారు పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**-7992123234కు వాట్సాప్ ద్వారా తమ అడ్రస్ ఇంటి లొకేషన్ పంపిస్తే గస్తీ ముమ్మరం చేస్తాం**

**-ఎస్పీ డా.వినీత్**

కొత్తగూడెంక్రైం, ప్రభాతవార్త :

జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాలను ఏర్పాటు చేసే ఉత్సవ



కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి నియమ నిబంధనలకు వివరించాలని సూచించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నిమజ్జనానికి భద్రాచలం వద్ద గోదావరి నదికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపుగా వెళ్ళే సమయాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తుల కార్యకలాపాల పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పండుగల సమయాల్లో, సాధారణంగా ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి దూర ప్రాంతాలకు వెళ్లే వారు జిల్లా నిఘా నేత్రం 7992123234 నెంబర్‌కు వారి పేరు, ఇంటి చిరునామా, జీపీఎస్ లోకేషన్‌ను వాట్సాప్ ద్వారా పంపి పోలీసులకు సమాచారం అందిస్తే ఆ పరిసర ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్‌ను ముమ్మరం చేస్తామని తెలియజేశారు. ఈ విదంగా చేయడం ద్వారా దొంగతనాలు జరగకుండా నివారించవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయి రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని తెలియజేశారు. అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలోని ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాపర్టీ కేసుల్లో నేరస్తులను పట్టుకోవడంతో కృషి చేసి బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, ఇల్లందు డీఎస్పీ రమణమూర్తి, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్య, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్, మహిళా రిజర్వేషన్

# బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఆమోదించాలి

**-ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో కొత్తగూడెంలో భారీ ర్యాలీ**

కొత్తగూడెం, ప్రభాతవార్త ::

కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ - మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం తన చిత్తశుద్దిని చాటుకోవాలని, బీసీల రిజర్వేషన్ - మహిళా రిజర్వేషన్ పట్ల బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని, వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ విషయమై 9 సంవత్సరాల కాలం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడంక ఊడా జరిగిందని, ఇన్ని సంవత్సరాలైన కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు ధ్వంద వైఖరి అవలంభిస్తున్నాయని, కేంద్రంలో బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని అఆన్నరు. ప్రదానికి కూడా కేసీఆర్ లెటర్ కూడా వ్రాయడం జరిగిందని, కేవలం బిజేపీ, కాంగ్రెస్ కూటమి రాజకీయాలకు పాల్పడుతుందని, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క తీరుగా బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తూ పాలన విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సమోద్దరణ కొరకు పార్టీ కృషి చేస్తుందని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలో రెండవ స్థానం కొరకే బీజేపీ, కాంగ్రెస్‌లు పోటీపడుతున్నాయని, ఏ రాష్ట్రాలలో చేయని పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కోత్వాల శ్రీనివాసరావు, గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీలు బాధావత్ శాంతి, భూక్యా సోనా, భూక్యా విజయలక్ష్మి, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మాడే హనుమంతరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఉర్దూ ఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, నాయకులు కాసుల వెంకట్, ఎం.ఏ రజాక్, మండల అధ్యక్షులు కోటి వెంకటేశ్వర్లు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజుగౌడ్, కౌన్సిలర్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, డైరెక్టర్‌లు, వార్డు మెంబర్‌లు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎం.డీ.రజాక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవీరుల స్పూర్తితో ముందుకు సాగుదాం

**-అనాధిగా పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుంది కమ్యూనిస్టులే**

**-సాధర పోరాట అమరులు శేషగిరిరావు, విఠల్రావు, కొమురయ్యలకు సీపీఐ ఘననివాళి**

కొత్తగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల స్పూర్తితో నేటితరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్, గౌతంపూర్, సింగరేణి కార్మిక ప్రాంతాల్లోని తెలంగాణ పోరాట యోధులు, ఈ



ప్రాంత అమరులు దేవూరి శేషగిరిరావు, టీ.వీ.విఠల్‌రావు, మనుబోతుల కొమురయ్య విగ్రహాల వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించిన అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సాబీర్‌పాషా మాట్లాడుతూ .. భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన వీరోచిత పోరాటంఒ నాలుగు వేలమంది కమ్యూనిస్టులు రక్తతర్పణం చేశారని తెలిపారు. వారి పోరాటాలు, ప్రాణత్యాగంతోనే తెలంగాణ ప్రజలకు విముక్తి లబించిందని, తలెంగాణ ప్రాంతం విశాల భారతంలో విలీనమైందన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సుదీర్ఘంగా జరిగిన సాయుధ పోరాటంలో 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపినీ చేయడం జరిగిందని ఇది ఎర్రజెండా గొప్పతనమని గుర్తుచేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేకుండానే సాయుద పోరాటంలో మా పాత్ర ఉందని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నేటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్పూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా, మండల నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వై.శ్రీనివాసరెడ్డి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, కందుల భాస్కర్, తోట రాజు, గుమ్మడి సాగర్, జే.గట్టయ్య, గుండా రాజేశ్వరరావు, ఉమాయున్, ఎస్కే ఫహీమ్, రత్నకుమారి, లక్ష్మీనారాయణ, నునావత్ గోవిందు, మార్షల్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం

కొత్తగూడెం లీగల్ ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రికొత్తగూడెం ఆధ్వర్యంలో పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఉన్న ఆగాపే సెంటర్‌లో శనివారం ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మాట్లాడుతూ.. వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే, కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా చూడాలని, అలా స్వతంత్రంగా జీవించగలిగినప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు. ఆరుగురి బదిరి పిల్లలకు వినికిడి పరికరంను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయంతో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు. పిల్లలకు ఇచ్చారు. పిల్లలకు అరటి పండ్లు, బిస్కెట్‌ను లయన్స్ క్లబ్ వారు ఇచ్చారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ మహమ్మద్ పాషా, పీడియాట్రిషన్ మనోహర్, జనరల్ మెడిసిన్ సంతోష్, స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయంను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, జాయింట్ సెక్రటరీ కాసాని రమేష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ పి.నిరంజన్‌రావు, సీనియర్ న్యాయవాది అనుబ్రోలు రాంప్రసాద్‌రావు, తోట మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

కొత్తగూడెం ప్రభాతవార్త:



శనివారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటుపై తయారు చేసిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం వల్ల నీటిలో బ్రతికే ప్రాణులకు హాని కలుగుతుందని, తద్వారా జీవరాసుల మనుగడకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, అందువల్ల మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని భక్తులు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని చెప్పారు. వినాయక చవితి పండుగను, నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చెప్పారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రవీందర్ జిల్లా కలెక్టర్‌కు మట్టి వినాయక ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్ఓ రవీంద్ర నాథ్, దేవస్థానం ఈఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఆగదు

ములకలపల్లి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే 25 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలంగాణ ఆశావర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి డిమాండ్ చేశారు. మంగపేట ప్రాథమిక ఆర్యోగకేంద్రంలో మెడికల్ ఆఫీసర్ సాయికల్యాణ్‌కు డిమాండ్ నోటీసు ఇచ్చి అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశాలకు కనీస వేతనం లేక చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పనిభారం ఎక్కువగా ఉందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఫిక్స్‌డ్ వేతనం నెలకు రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని, ప్రమాదబీమా రూ.5లక్షలు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని, 18 రకాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ మండల నాయకులు కీసరి జయ, నల్లి సుజాత, కొర్రి పద్మ, అన్నవరపు శైలజ,పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**-ఆర్డీవో మంగీలాల్**

భద్రాచలం, ప్రభాతవార్త : ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని ఆర్డీవో మంగీలాల్ అన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై తీసుకోవాల్సిన కార్యాచరణపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశానుసారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్, ఉత్సవ కమిటీ సభ్యులుగా అధికారులతో సంప్రదించి వారికి సహకరించి భక్తులకు గాని వినాయక మండలి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు కానీ ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలోని మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీసు, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పనిసరిగా విద్యుత్‌శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు





జరగకుండా రక్షణ చర్యలపై విద్యుత్ అధికారులు మండపాల్లో 24 గంటలు ఆడిట్ నిర్వహించాలని, విద్యుత్ తీగల తగలకుండా ఎత్తు తక్కువగా ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్నందున మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం మైనందున నిమజ్జన ప్రదేశలకు వెళ్ళే వాహనాలకు రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి నుండి ధృవీకరణ తప్పకుండా తీసుకోవాలని ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని, ఈ విషయాన్ని అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అర్థం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాలు జోలికి వెళ్ళవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్ళను సిద్ధంగా ఉండే విధంగా చూడాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించవద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, వ్యర్థాలు వేసేందుకు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలని, రసాయనాలు లాసరా వారితో చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈవో రమాదేవి, ఈవో ఎస్ఎన్ఆర్డీ మధుసూదన్, డీఈ ఇరిగేషన్ శ్రీనివాస్, ఐటీసీ చెంగల్‌రావు, హస్పిటల్ సూపరింటెండెంట్ రామకృష్ణ, గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## వినాయకుని విగ్రహం పెట్టేవారు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**-సీ.ఐ నాగరాజురెడ్డి**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో గణపతి నవరాత్రులలో భాగంగా వినాయకుని విగ్రహం పెట్టేవారు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీ.ఐ పింగిళి నాగరాజురెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాలు మేరకు ఆయన వినాయక చవితి పండుగ నియమాలను వివరించారు. హిందువుల మొదటి పండుగ వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్ట, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో ఒక కమిటీగా ఏర్పడి వారి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థలయజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి అన్నారు. పోలీస్ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాట్లు చేయరాదన్నారు. పోలీస్ శాఖతో పాటు ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆయా విభాగాలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా మండపాల వద్ద ముందస్తు ఇసుక మరియు నీళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మండపాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల వివరాలు, నిమజ్జనం చేసే తేదీని, సమయం , నిమజ్జన మార్గం, విగ్రహానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. మండపాల వద్ద శబ్దకాలుష్య నిబంధనలు ప్రకారం మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలని, ఉదయం 6గంటల నుండి 10వరకు మాత్రమే వాడాలన్నారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపల ఉండాలని, రాత్రి సమయాలలో మండపాలలో విలువైన వస్తువులు ఉంచరాదన్నారు. వినాయక మండపాలు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లతో రోడ్డుపైన రాకపోకలకు అంతరాయం కలిగించరాదని, వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణసంచాలను ఉపయోగించారాదన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు. వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం లైసెన్స్ ఉన్న మరియు అనుభవం ఉన్న డ్రైవర్లను ఉపయోగించవలెనని తెలిపారు. ఈ విధంగా ఏర్పాటు చేసే మండపాలకు పలు శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందని తెలిపారు.



## శిక్షణ తరగతుల కోసం దరఖాస్తు చేసుకోండి

**-ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త: సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ మహిళలకు నిర్మాణ సంస్థ ద్వారా ఐటీఈఎస్, వెబ్ మొబైల్ అప్లికేషన్ శిక్షణలను భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు రెండు నెలలపాటు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలకు 18 సంవత్సరాలు నుండి 25 సంవత్సరాలు గల మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్హత ఇంటర్ లేదా డిగ్రీ పాసై ఉండాలని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన మహిళలు విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కులధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్‌లతో ఈనెల 20వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటీడీఏ ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని, పూర్తి సమాచారం కొరకు 6302608905, 9182166182 ఫోన్ నెంబర్లను సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# మంచినీటి బోరు ఇలా... దాహం తీరేది ఎలా...



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామ సెంటర్‌లో ఉన్న మంచినీటి బోరు పూర్తిగా మట్టిలో కూరుకుపోవడంతో దాహార్తితో వస్తున్న ప్రయాణికులు చుట్టుపక్కల ప్రజలు మంచినీటి బోరు పరిస్థితిని చూసి అవాక్కవుతున్నారు. ఇటీవల మంచినీటి బోరు ప్రక్కనే మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అవ్వడంతో మిషన్ భగీరథ సిబ్బంది పైపులైన్ మరమ్మత్తులను చేపట్టేందుకు గోతులు తవ్వారు. మరమ్మత్తులు చేసిన అనంతరం మట్టిని పూడ్చడంతో పక్కనే ఉన్న మంచినీటి బోరు కూడా మట్టిలో కూరుకుపోయింది. దీంతో దాహార్తితో వస్తున్న ప్రజలు మంచినీటి బోరు పరిస్థితిని చూసి వెను తిరుగుతున్నారు. ఎంతో మందికి దాహార్తిని తీర్చిన మంచినీటి బోరు పరిస్థితి ఈ విధంగా ఉండడంతో ప్రజలు నొచ్చుకుని వెళ్తున్నారు. ములకపాడు సెంటర్‌లోని ఆర్లగూడెం, మారాయిగూడెం వెళ్ళే ప్రయాణికులు ఆటోలో వెళ్ళే ప్రయాణికులు పాదచారులు ఎంతోమందికి ఈ మంచినీటి బోరు దాహార్తిని తీర్చింది. మంచిగా పనిచేసే మంచినీటి బోరు ఇలా బురద మట్టిలో కూరుకుపోవడంతో ప్రజలు మంచినీటి కోసం అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మంచినీటి బోరు చుట్టూ ప్లేట్ నిర్మించి బోరుకు మరమ్మత్తులు నిర్వహించి ప్రజలకు మంచినీటి బోరును అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**-మరమ్మతులు చేపడతాం .. ఎంపీడీవో ముత్యాలరావు**

ములకపాడు గ్రామంలో మట్టిలో కూరుకుపోయిన మంచినీటి బోరుకు త్వరితగతిన రిపేర్లు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాయనని దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు ప్రభాతవార్తకు తెలిపారు. ఇటీవల భగీరథ పైపులైన్ల లీకేజీ సమయంలో లీకేజీలను అరికట్టి మట్టిని పూడ్చడంతో పక్కనే ఉన్న మంచినీటి బోరు మట్టిలో కూరుకుపోయిందని, ఇటీవల కురిసిన వర్షాలకు రిపేర్లు చేయడం కుదరలేదని, తొందరలో మంచినీటి బోరుకు మరమ్మత్తులు చేపడతామని ఆయన తెలిపారు.




# బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రానున్న ఎన్నికల్లోన బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీగా గెలిపించుకోవాలని, అందుకు ప్రజల కరుణ ఈసారి కూడా ఉండాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విస్తృతంగా పర్యటించి రూ.80లక్షలతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. చింతకాని మండలం గాంధీనగర్‌లో రూ.20లోలతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ శంకుస్థాపన చేశారు. పాతర్లపాడు గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. నేరడ గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వారు ప్రారంభించారు.



కోదుమూరు గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కోదుమూరులో జరిగిన సభలో మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వచ్చిన నిధులు ఎప్పుడైనా చూసారా, ఇన్ని కోట్లు ఏ ప్రభుత్వం ఇచ్చిందో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని, ప్రతి సారి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు నమోదు కాగా ఈ సారి అది సీన్ రివర్స్ కబోతుందని, ఈసారి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఆత్మ విశ్వాసంతో పని చేయాలని, అప్పుడే విజయం మనది అవుతుందని స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్‌గా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుని నియమిస్తున్నట్లు ప్రకటించారు. మన గ్రామాలను మనమే బాగు చేసుకునే అదృష్టం మనకు ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారని, దాన్ని కొనసాగించాలంటే మనం మన ప్రభుత్వంను గెలిపించుకోవాలని అన్నారు.




## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**నేటి వరకు 8,631 చెక్కులకు గాను రూ.81.36కోట్ల పంపిణీ**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

పేదల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఏదో ఒక సంక్షేమ పథకం ప్రతి గడపకు నేరుగా అందుతుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో కళ్యాణలక్ష్మీ, షాది ముబాకర్ పథకం ద్వారా మంజూరైన 105 మందికి శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల భారం కావొద్దనే సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. నేడు ఖమ్మం కార్పొరేషన్ 59, రఘునాధపాలెం 46, మొత్తం 105 చెక్కులకు గానూ రూ.1.05కోట్లు పంపిణీ చేయగా నేటి వరకు ఖమ్మం నియోజకవర్గంలో 8631 చెక్కులను గాను రూ.81.36 కోట్ల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కమర్తపు మురళి, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, తహసిల్దార్ స్వామి, కార్పొరేటర్లు గజ్జెల లోక్ష్మ, దొన్వాన్ సరస్వతి, పాకాలపాటి విజయ, బుర్రి వినయ్‌కుమార్, దాదే అమృతమ్మ, ప్రశాంతి లక్ష్మీ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మాదంశెట్టి హరిప్రసాద్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు పగడాల నాగరాజు, సిటి లైబ్రరీ చైర్మన్ ఆశీఫ్, రుద్రగాని ఉపేందర్, యర్రా అప్పారావు, ఆళ్ళ అంజిరెడ్డి, మాటేటి నాగేశ్వరరావు, బోజెడ్ల రాంమోహన్, షకీన తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఆకట్టుకున్న ఏకో ఫ్రెండ్లీ గణనాధులు తయారీ

**మట్టి, కూరగాయలతో గణపయ్యలను తయారుచేసిన చిన్నారులు**

**ఆలోచింపజేసిన పాఠశాల చిన్నారుల ర్యాలీ**

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః

స్మార్ట్ కిడ్జ పాఠశాలలో శనివారం పాఠశాల చిన్నారులు ఎకో ఫ్రెండ్లీ గణనాధుల ప్రతిమలను తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పాఠశాల చిన్నారులు మట్టితో వివిధ ఆకృతులలో తమ చిన్నారి చేతులతో గణపయ్యలను ఓపికగా తయారు చేశారు. అదే విధంగా కూరగాయలు వంకాయ, సొరకాయ , టమాట, కీరా దోసకాయ, పచ్చిమిర్చి, క్యాప్సికం, యాపిల్, కొబ్బరికాయలతో, పసుపు, వరి పిండితో గణపయ్యలను శోభాయమానంగా తయారుచేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ... ఏవో ఫ్రెండ్లీ గణనాదులను తమ పాఠశాల చిన్నారులు సొంతంగా తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మట్టి గణపయ్యలనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన ప్రతిమలను పూజలకు ఉపయోగించకూడదని అవగాహన పెంచేందుకు తమ పాఠశాల చిన్నారులు ప్రత్యేకంగా ఎకో ఫ్రెండ్లీ గణనాథులను తయారు చేసి నగరవాసుల్లో చైతన్యం నింపారని తెలిపారు. ఈ కార్యక్రమలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# త్వరలో లకారం వద్ద మరో అద్భుతం ఆవిష్కృతం

**-రూ.10కోట్లతో అండర్ గ్రౌండ్ పైపులైన్ నిర్మాణం**

**-కొనసాగుతున్న పనులను పరిశీలించిన మంత్రి పువ్వాడ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించడం, అన్ని హంగులతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే మా అభిమతమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న మురుగు కాల్వను శనివారం సంబంధిత అధికారులతో రూ.10కోట్లతో అండర్ గ్రౌండ్ పైపులైన్ ద్వారా మురుగు, వర్షపు నీరు వేర్వేరుగా వెళ్లేందుకు చేపట్టిన పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు లకారంల మధ్య దీర్ఘకాలికంగా ఉన్న మురుగు సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టడం ద్వారా అనేక రోగాల బారి నుండి ఇక్కడ ప్రజలను కాపాడగలం అని అన్నారు. అంతేకాక ఖమ్మానికే అందం తెచ్చిన లకారం ట్యాంక్ బండ్ వద్ద త్వరలోనే మరో అద్భుతాన్ని ఆవిష్కరించబోతున్నామని అన్నారు. ఖమ్మం వైరా రోడ్డులోని నాగార్జున ఫంక్షన్ హాల్ నుంచి చెరువు బజార్ మజీద్ వరకు రూ.10కోట్లతో అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ద్వారా మురుగు, వర్షపు నీరు వేర్వేరుగా వెళ్లేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణ చేపట్టామన్నారు. అనంతరం పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల అనంతరం పైభాగంలో సుందరీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెబ్సైట్ హోస్టింగ్, మెయింటైన్ చేయుటకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం కొరకు వెబ్సైటు హోస్టింగ్, మెయింటైన్ చేయుటకు అసక్తి కలిగిన వ్యక్తులు, సంస్థల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు, సంస్థలకు సంబంధించిన వారు పూర్తి సమాచారం కొరకు ఐటీడీఏ కార్యాలయంలోని స్టాటిస్టికల్ విభాగం నందు గాని లేదా 9550190954/ 9052417389/ 9848522841 ఫోన్ నెంబర్లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## సామూహిక సీమంతాలను నిర్వహించిన మేయర్

**-ప్రభుత్వ దవాఖానలో డెలివరీ కోసం ప్రయత్నించాలి : మేయర్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 22వ డివిజన్ నందు ముస్తఫా నగర్ సెక్టార్ సంభాని నగర్ 1,2,3, పార్శి బందం, 2 అంగన్వాడీ కేంద్రంలోని పోషణ్ అభియాన్ ప్రాజెక్టులో భాగంగా పోషణమాసం సామూహిక సీమంత మహోత్సవం, అన్న ప్రసన్న మహోత్సవం ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరయ్యారు. గర్భిణులకు చీరలు, పండ్లు, పూలు పంపిణీ చేసి ఆశీర్వదించారు. చిన్నారులకు అన్నప్రసన్న నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా మాతాశిశు కేంద్రాలను చాలా గొప్పగా ఏర్పాటు చేశారని, అందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేసుకోవాలని సూచించారు. డెలివరీ అయిన తర్వాత ప్రభుత్వ వాహనంలోనే ఇంటికి చేరుస్తారని తెలిపారు. శిశువు జన్మించిన వెంటనే ఆర్థిక సహాయం అందిస్తూ కేసీఆర్ కిట్‌ను అందించి, మహిళళ భద్రత కోసం భరోసా కార్యక్రామలు, షీ టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పల్లా రోజ్లీనా, పోషణ్ అభియాన్ అర్బన్ సిడిపిఓ కవిత, సూపర్వైజర్ పుష్పలత, బీఆర్ఎస్ కె.వి గౌరవ అధ్యక్షుడు మాటూరి లక్ష్మీనారాయణ, నగర ప్రచార కమిటీ కార్యదర్శి షకీనా, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.




## మిషన్ ఇంద్రధనస్సు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*



మణుగూరు పీహెచ్‌సీ పరిధిలోని 18 సబ్ సెంటర్లలో శనివారం మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా టీకాలు వేశారు. అనంతరం టీటీడబ్ల్యూఆర్‌జేసీ గర్ల్స్ హాస్టల్‌లో హెల్త్‌క్యాంపు ఏర్పాటుచేసి విద్యార్థినిలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, డాక్టర్ అనూష, వైద్యసిబ్బంది వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, రాధ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌ఎంట్రీ, బోగస్‌ఓట్లపై విచారణ జరపాలి

**- ఐటీడీఏపీవోకు ఫిర్యాదుచేసిన మాజీఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*

భద్రాచలం ఐటీడీఏపీవో, పినపాక నియోజకవర్గ ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్‌ను శనివారం పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు కలిశారు. పినపాక నియోజకవర్గ ఓటరులిస్టులో చాలావరకు డబుల్‌ఎంట్రీ, బోగస్‌ఓట్లు ఉన్నాయని ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కొన్ని గుర్తించాల్సిన నకిలీఓట్లు ఉన్నాయని, వాటిని కూడా పరిశీలించి ఓటరులిస్టు పూర్తిస్థాయి విచారణ జరిపి బోగస్‌ఓట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ విజయ భేరి సభకు తరలిరావాలి

**- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*



ఈ నెల 17న హైదరాబాద్ తుక్కుగూడ నందు సాయంత్రం 5గంటలకు జరగనున్న కాంగ్రెస్‌పార్టీ విజయభేరిసభకు పినపాక నియోజకవర్గంలోని కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు శనివారం కోరారు.

## నూతన దుర్గాదేవి ఆలయానికి విరాళం అందచేత

*తరిగొప్పుల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో ఏర్పాటు చేస్తున్న నూతన దుర్గామాత ఆలయ నిర్మాణానికి పద్మశాలి కులసంఘం తరపున 33,500రూపాయలు గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, వార్డుసభ్యులు పరమాని కొమురయ్య సమక్షంలో శనివారం రోజు అందచేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని కులాలు సహకరించి దుర్గామాత ఆశీస్సులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చ చిన్న యాదయ్య, ఉపాధ్యక్షుడు తలకొక్కుల రవి, మండల శాఖ అధ్యక్షుడు మచ్చ నిత్యానందం, అంకం సత్తయ్య, తలకొక్కుల వెంకటేశ్వర్లు, మడికొండ తిరుమలేష్, పాము సత్యనారాయణ, సుంకరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృక్షాలు మేలు చేసే నేస్తాలు

**- సింగరేణి డైరెక్టర్(పా) ఫైనాన్స్ బలరాం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*



వృక్షాలు అందరికీ మేలుచేసే నేస్తాలని, వర్షాలు కురిసేందుకు అడవులు ముఖ్యభూమిక పోషిస్తాయని ప్రతిఒక్కరు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) ఫైనాన్స్ ఎన్.బలరాం అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత మణుగూరు ఓసీ ప్రాంతంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలునాటారు. అనంతరం అక్కడ జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జీవకోటి మనుగడకు నీరే ఆధారమని, వర్షాలు సమృద్ధిగా కురవాలంటే అడవులు ఉండాలన్నారు. ఆకుపచ్చ తెలంగాణగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెలంగాణాకు హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే సింగరేణి సంస్థ హరితహారం కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తుందన్నారు. అన్నిఏరియాలలో మొక్కలునాటి సంరక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య, ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సిరెడ్డి, శ్రీనివాసచారి, లక్ష్మీపతిగౌడ్, ఎస్.రమేష్, రవీందర్, యూనియన్ల నాయకులు వి.ప్రభాకర్‌రావు, వై.రాంగోపాల్, వెలగపల్లి జాన్, ప్రసాద్, కొడిపల్లి శ్రీలత, భూక్యా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు, బీసీలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలి

**- మణుగూరులో బీఆర్‌ఎస్ ధర్నా**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*



చట్టసభల్లో పార్లమెంటులో మహిళలకు, బీసీలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేలా పార్లమెంటులో బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ మణుగూరు పట్టణంలో బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం మహిళలు భారీ ర్యాల నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించి మహిళలకు బీసీలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు సెషన్‌లో మహిళ, బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నాయిబ్రాహ్మణ దినోత్సవం

*అశ్వాపురం, సెప్టెంబర్16, ప్రభాతవార్త.*



ప్రపంచ నాయి బ్రాహ్మణ దినోత్సవాన్ని శనివారం మండల నాయి బ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మమత బ్రదర్స్ సెలూన్ షాపు వద్ద నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ అరసవల్లి వెంకటేశ్వరరావు నాయి బ్రాహ్మణుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల నాయి బ్రాహ్మణులు స్వామి దన్వంతరి నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాచకొండ శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ పురాతన సమాజంనుండి నేటి ఆధునిక సమాజంవరకు నాయిబ్రాహ్మణులు అనేకరకాల సేవలు అందిస్తున్నప్పటికీ, కులవృత్తిపై ఆధారపడ్డ నాయిబ్రాహ్మణులు ఆర్థిక స్వావలంబనకు దూరంగానే వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం కులవృత్తిదారులను ఆదుకోవాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న కులవృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థికసాయాన్ని వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, కార్యవర్గసభ్యుడు లింగంపల్లి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి యాసాని వెంకటరమణ, అద్దంకి పాపారావు, అరసవల్లి వెంకటప్పయ్య, లక్ష్మణరావు, ఎ శ్రీనివాసరవు, కె శ్రీనివాసరావు, సురేష్, పుల్లారావు, భద్రయ్య, ప్రసాద్, ఎం సురేష్, రాజయ్య, సోమయ్య, సాయి, లెనిన్ పాల్గొన్నారు.

# మియావాకీ ప్లాంటేషన్‌ను పరిశీలించిన డైరెక్టర్(పా)ఫైనాన్స్ బలరాం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్16 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శనివారం సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) ఫైనాన్స్ ఎన్.బలరాం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరుఓసీ వద్ద మియావాకీ ప్లాంటేషన్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక హెక్టారులో సుమారు 10వేల మొక్కలు నాటడం జరిగిందని, ఆమొక్కలు పెరిగి చిట్టడవిని తలపిస్తుందని ఆయన అన్నారు. మొక్కలు ఎదుగుదలకు ప్రత్యేక శ్రద్ధచూపుతున్న మణుగూరు ఓసీ అధికారులను అభినందించారు. ఈ ప్లాంటేషన్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఏరియా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం వి.కృష్ణయ్య, ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సిరెడ్డి, శ్రీనివాసచారి, లక్ష్మీపతిగౌడ్, ఎస్.రమేష్, రవీందర్, జె.శ్రీనివాసరావు, రాజేశ్వరరావు, నవీన్, భాస్కర్‌రావు, అవినాష్, అబ్దుల్ షబ్బీరుద్దీన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



**- ఆస్పత్రి పరిశీలన:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిని శనివారం సింగరేణి సంస్థ డైరెక్టర్(పా) ఫైనాన్స్ ఎన్.బలరాం పరిశీలించారు. సింగరేణీయులు వారి కుటుంబసభ్యులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు మెరుగైన వైద్యసేవలు అందజేయాలన్నారు. మందులు, అవసరమైన వైద్యపరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ఆస్పత్రిలో, బయట పరిశుభ్రతకు, పచ్చదనానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, డీజీఎం(పర్సనల్) రమేష్, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ జ్యోతీర్మయి, డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోకు సమ్మెనోటీసు ఇచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు




సత్తుపల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త):
మధ్యాహ్న భోజన కార్మికులకు గత 6 నెలలుగా రావాల్సిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఏఐటియుసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, మండల కార్యదర్శి తెలగారపు రామారావుల ఆధ్వర్యంలో నిరసన సమ్మెకు సిద్ధమవుతున్నట్లు శనివారం ఎంపిడివో జయరామ్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ అప్పులు తెచ్చి విద్యార్థుల కడుపులు నింపుతున్నామని, తాము పస్తులుండి, భావి తరాలకు భవిష్యత్‌ను కాపాడుతుంటే ప్రభుత్వం 6 నెలలుగా బిల్లులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని మండి పడ్డారు. చేసేది ఏమీ లేక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. వేతనాలు పెంచుతామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం నేడు నిర్లక్ష్యం వహించడంతో నానా అవస్థలు పడుతున్నామని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అమలు చేసి మా కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ నాయకురాలు మహదేవ లక్ష్మీ, వెంకటలక్ష్మీ, జరీనా, శ్యామల, సీత, రహీమున్నీషా, అనసూర్య, నాగమణి, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి' డిగ్రీలో ఫ్రెషర్స్‌డే

మధిర, సెప్టెంబర్16(ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీనిధి డిగ్రీకళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలను స్థానిక రెడ్డిగార్డెన్స్ కళ్యాణమండపంలో శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. అంకశాలసాంబశివరావు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మిరియాల శ్యాంప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో తొలుత జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా కళాశాల ఛైర్మన్ అనిల్‌నెహ్రూ, డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, జూ. కళాశాల ప్రిన్సిపాల్ టి. రమేష్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించేదిశగా అడుగులేయాలన్నారు. కార్యక్రమం అనంతరం జబర్దస్త్‌టీం ,ఫైమాటీం సభ్యులు విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి అజయ్

చింతకాని, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త) :
ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రతి పేదవారికి మెరుగైన వైద్య సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం వైద్యం ఆరోగ్యం, వైద్య, విద్య, వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. గ్రామంలో మండల కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. శనివారం మండలంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విస్తృతంగా పర్యటించి రూ. 80లక్షలతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.
మొదటిగా మండలంలో గాంధీనగర్‌లో రూ. 20లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పాతర్లపాడు గ్రామంలో రూ. 20లక్షతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. అదే విధంగా నేరడ గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను వారు ప్రారంభించారు. కొదుమూరు గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ మాలతి, పీఆర్‌ఈఈ కెవికె శ్రీనివాస్, డివిజన్ పంచాయితీ అధికారి పుల్లారావు, జడ్పీటీసీ సభ్యులు పర్సగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, తహశీల్దార్ రమేష్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, వైస్ ఎంపీపీ గురజాల హన్మంతరావు, నాగులవంచ సొసైటీ ఛైర్మన్ నల్లమోతు శేషగిరిరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా నూతన డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా వెంకటస్వామి




ఇల్లందు, అర్బన్, సెప్టెంబర్, ప్రభాతవార్త16:
తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ ఇల్లందు డివిజన్ కమిటీ నూతన అధ్యక్షుడిగా జవహర్ హైస్కూల్ కరస్పాండెంట్‌వెంకటస్వామిని ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. శనివారం జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగాప్రియదర్శిని హైస్కూల్‌కు చెందిన మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా మాస్టర్ మైండ్స్ జక్కుల సర్వేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడిగా ఓంగూరి శ్రీనువాసురావు, సహయ కార్యదర్శులుగా గుండా ప్రగతి స్కూల్ కు చెందిన తాటిపల్లి సత్యం ఎన్నికైయ్యారు. నూతన కమిటీని మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, సుధాకర్, తుమ్మలపల్లి ప్రసాద్, తదితరులు వారికిఅభినందనలు తెలిపారు.

## మహిళా బిల్లుకు ఆమోదం తెలపాలి



ఇల్లందు, అర్బన్, సెప్టెంబర్, ప్రభాతవార్త16:
బిజెపి ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషనుకు సంబందించిన బిల్లును ప్రవేశపెట్టాలని బీఆర్ఎస్‌పట్టణ మహిళా అధ్యక్షురాలు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోవారు పాల్గొని మాట్లాడారు. 33శాతం మహిళ రిజర్వేషన్ బిల్లును ఆనాడు పాలించిన కాంగ్రెస్, నేడు బిజెపి పాలనలో సైతం బిల్లుకు మోక్షం కలగలేదన్నారుఈ నెల నిర్వహించే ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుకు ఆమోదం తెలపాలన్నారు. ఇందుకోసం బీఆర్ఎస్ అధ్వర్యంలో నేడు పట్టణంలోని పాత బస్టాండ్‌వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో పార్టీ శ్రేణులు, మహిళా నాయకురాల్లు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలోసరిత, చంద్రవతి, కౌన్సిలర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి అంగన్‌వాడీ ఉద్యోగులు నిరసన



కామేపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):
కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. నిరవధికసమ్మెలో భాగంగా 6వ, రోజు వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. సమ్మెను గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. అంగన్వాడీ డిమాండ్స్ అన్ని న్యాయమైనవని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీలని చర్చలకు పిలిచి వారి డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరారు. సమ్మెకు శ్రీరాంగిరి గ్రామ సర్పంచ్ బండ్ల విజయకుమారి, గోపాలమిత్ర నాయకులు రేగళ్ళ మంగయ్యలు పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం అంగన్‌వాడీలను రెగ్యులర్ చేయాలని, జీతాలు పెంచి చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు నరేంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బాదావత్ శ్రీను, శాంతయ్య, అంగన్వాడీ కామేపల్లి ప్రాజెక్ట్ సీఐటీయు అధ్యక్షులు దుగ్గి పాపారాణి, కార్యదర్శి ఎస్. నాగమణి, ఏఐటీయూసీ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శి తలారి విజయకుమారి, వి. ఆదిలక్ష్మీ, సెక్టార్ లీడర్స్ స్వరూప, బేబీ, సరిత, సిహెచ్ వెంకటలక్ష్మీ, పద్మావతి, లక్ష్మీ, ఉపేంద్ర, కోటమ్మ, ఎస్‌కె మహబూబి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.




## విజయభేరి సభను విజయవంతం చేయండి



ఇల్లందు, అర్బన్ సెప్టెంబర్ (ప్రభాతవార్త16:
హైద్రాబాదాద్‌లోని తుక్కుగుడాలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, మండల అధ్యక్షుడు పులి సైదులు కాంగ్రెస్ శ్రేణులకు, నాయకులకు, అభిమానులకు పిలుపునిచ్చారు. శనివారం వారి పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగుచెందరాన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, నిరుద్యోగ యువత కోసం, నీళ్ల నిధుల కోసం సోనియాగాంధీ తెలంగాణను ఏర్పాటు చేస్తే వీటిని ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించి కుటుంబ పాలనను కొనసాగిస్తున్నట్లు ఆరోపించారు. హైద్రాబాదలో జరిగే విజయభేరి సభలో 5 గ్యారెంటీ స్కీంలను సోనియాగాంధీ ప్రకటించనున్నట్లు తెలిపారు. తెంగాణలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలలిచిన వెంటనే వీటిని అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కిన్నర నర్సయ్య, జీవీ భద్రం, నిర్మల, స్వరూపలు పాల్గొన్నారు.

## సింగరేణి అధ్వర్యంలో ఓజోన్ డే



ఇల్లందు, అర్బన్, సెప్టెంబర్, ప్రభాతవార్త16
సింగరేణి యాజమాన్యం, పాఠశాల విద్యార్థుల అధ్వర్యంలో శనివవారం ఓజోన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ పట్టణంలో ఓజోన్ డే, మట్టి వినాయక విగ్రహం వినియోగించాలని ప్రజలకు అవగాహన కలిపించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాలను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాల కర్స్ఎపాండెంట్ జీవి మోహన్‌రావు మట్లాడుతూ, భూమి పై నివసించే జీవకోటీకి జీవనాధారమైన ఓజోన్ పొరను కాపాడుకునేందుకు పర్యవారణ పరిక్షకోసం పాటు పాడాల్సిన అవసరం ఉదన్నారు. రోజురోజుమానవులు వినియోగిస్తున్న రసాయనిక పదార్థలతో ఓజోన్ పొర పెద్ద తింటున్నారు. దీన్ని కాపాడుకోవాలంటే పచ్చని మొక్కలను పెంచాలన్నరు. ఇది ఇలా ఉండగ పర్యవర్ణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను వినియోగించి పర్యవరణాన్ని కాపాడుకోవాలన్నారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు, వీరభద్రయ్య, లక్ష్మీనారయణ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## సమష్టిగా మున్సిపాల్టీ అభివృద్ధి కోసం పనిచేద్దాం : ఛైర్మన్ డి.వి

ఇల్లందు, అర్బన్, సెప్టెంబర్, ప్రభాతవార్త16:



ప్రజాప్రతినిధులమైన మనం ఒకరిని ఒకరు నిందించుకోవటం, దూషించుకోవటం, ఆరోపనలు చేసుకోటం మూలన మన పాలక వర్గమే చూలకన అవుతుందనిమున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడారు. ఆరోపణల పై కాకుండా అభివృద్ధి పై దృష్టిపెట్టాలన్నారు. వ్యక్తిగత సమస్యలును పాలకవర్గానికి ముడిపెట్టవద్దన్నారు. మున్సిపాల్టీ నిధుల పెంపుకోసం పన్నుల వసూళ్ళ కోసం సహకరించాలన్నారు. ఇదిఇలా ఉండగ స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగ పట్టణాన్ని పచ్చదనం, పరిశుభ్రతంతో నింపాలన్నరు. వినాయకఉత్సవాలు నిర్వహించే నిర్వహకులు, ఇళ్ళలో పూజలు చేసే ప్రజలు పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహలను వినియోగించాలన్నారు. ఇకప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నూతన కమీషనర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# అంకంపాలెం కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన





**దమ్మపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థినిలకు ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ కీసరి లక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. అదే విధంగా ఓటు హక్కు నమోదు అయిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మీ తల్లిదండ్రులకు కూడా ఓటుహక్కు ప్రాధాన్యత గురించి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తోలెం వెంకటేశ్వర్లు, నోడల్ ఆఫీసర్‌లు, ఆర్‌పిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన-పార్టీలో పలువురి చేరిక





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని వినాయకపురం, తిరుమలకుంట, మామిళ్ళవారిగూడెం, రెడ్డిగూడెం, కోర్స గూడెం, ఆసుపాక తదితర గ్రామాలలో ఆయన పర్యటించగా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆయన పలు కుటుంబాలను పరమార్శించడం జరిగింది. కాగా ఆసుపాకకు చెందిన సుమారు 150 కుటుంబాలు బిఆర్‌ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి మెచ్చా సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మెచ్చా మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఎందరినో ఆకర్షిస్తున్నాయని ఈక్రమంలో పలువురు పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సంకా ప్రసాద్, బిర్రం వెంకటేశ్వరావు, మోహన్‌రెడ్డి, వెంకటనర్సింహం తదితరులు పాల్గొన్నారు.

## గండుగులపల్లి ఉపాధ్యాయునికి పురస్కారం





**దమ్మపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మండలంలోని గండుగులపల్లి హైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వేముల వెంకటేశ్వర్లుకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం దక్కింది. టీచర్స్‌డే పురస్కరించుకొని కొత్తగూడెం యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకోగా ఆయనకు అవార్డు రావడం పట్ల ఎంఇఓ కీసరి లక్ష్మి, సర్పంచ్ మడం సుశీల, ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, జూపల్లి ఉపేంద్రబాబు, తుమ్మల శేషుబాబు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుర్రాలచెరువు పంచాయతీలో నూతనంగా మంజూరైన సిసి రోడ్డు పనులను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కొబ్బరి కాయకొట్టి పనులను ప్రారంభించారు. శనివారం పంచాయతీ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో పంచాయతీ నిధులతో సిసి రోడ్డు మంజూరి కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా ప్రభావిత గ్రామాల్లో దోమల మందు పిచికారీ



**దమ్మపేట, ప్రభాతవార్త:** పట్వారిగూడెం పిహెచ్‌సి పరిధిలోని మలేరియా ప్రభావిత గ్రామాలైన ఆర్లపెంట, కొడిసగట్టు గ్రామాల్లో శనివారం రెండో విడత దోమల మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 239గృహాల్లో వైద్యాధికారి డాక్టర్ దివాకర్ పర్యవేక్షణలో పిచికారీ చేసి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పలు ఆరోగ్య సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరావు, హెచ్‌ఇఓ సత్యనారాయణ, హెచ్‌ఎ బషీరుద్దీన్, ఎంటిఎస్ విజయ్‌రెడ్డి, ఆర్జ్యా, ఎఎన్‌ఎం సునీత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికెడివి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** స్థానిక వికెడివి డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సీనియర్స్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి పలువురికి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవి మీరు ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణతో చదువు కోవాలని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి శేషుబాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మట్టివిగ్రహాల పంపిణీ



**దమ్మపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** దమ్మపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శనివారం భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. స్థానిక జీడిగింజల గోడౌన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దమ్మపేట వాసవి గ్రేటర్ ఆధ్వర్యంలో వినాయకచవితి పర్వదినాన్ని పురష్కరించుకొని వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు చేతుల మీదుగా పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా దారా మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు ప్రతీ ఒక్కరూ తప్పకుండా మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను మాత్రమే వాడాలని, ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు దోహద పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి సతత్యనారాయణ, బచ్చు రవి, భీమవరం శ్రీనివాసరావు, అత్యం శేఖరం, శ్రీపాద బాబు, దారా శేఖర్, కారుమంచి సతీష్, పమిడి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలు

**దమ్మపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**



మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం 75వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. శివకృష్ణ, ధర్మలు జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ దమ్మపేట ప్రాంతంలో పేద ప్రజల పక్షాన గిరిజనుల పక్షాన వారి హక్కుల కోసం పోరాడిన నాయకులు ఉడతనేని పుల్లయ్య, తోట వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీరాములు అని తెలిపారు. తెలంగాణ సాయుధపోరాటంలో పాల్వంచ కేంద్రంగా పోరాటాలు చేసి సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాన్‌బీ, తుపాకుల శాంతి, నక్క నాగమణి, దొంగ లక్ష్మినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

**దమ్మపేట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**



పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో దమ్మపేటలో చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం దీక్షా శిబిరం వద్ద నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 29ఏళ్ళుగా పోరాటం చేస్తున్నప్పటికి అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చి గెలిచాక విస్మరిస్తున్నాయని అన్నారు. బిజెపి అదికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అయినా ఎస్సీ వర్గీకరణ బిల్లు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. 18నుండి జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నూనె గాంధి, కాంతారావు, పుల్లారావు, వీరయ్య, ముసలయ్య, కన్నారావు, సీతారాములు తదితరులు పాల్గొనగా నియోజకవర్గ నాయకులు పలువురు సంఘీభావం తెలిపారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శనివారం హుండీ ఆదాయం లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్‌సింగ్ పర్యవేక్షణలో ది.8.7.2023 నుండి 16.09.2023వరకూ వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.1,47,638లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ సూర్యప్రకాష్, చైర్మన్ బి రమాదేవి, సభ్యులు అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభను విజయవంతం చేయాలి



**కారేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**
హైదరాబాదులో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని 9ఏళ్ళ పాలనలో బిఆర్ఎస్ పార్టీ అక్రమాలను ప్రజలకు వివరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాద్యక్షురాలు పగడాల మంజుల శనివారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.... సింగరేణి మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులను తరలించేందుకు ఆయా గ్రామ కమిటీలు బాద్యత వహించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని వివరించారు. మండలం నుండి 5వేల మందికి పైగా కార్యకర్తలను తరలించేందుకు సంసిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారి రాములు యాదవ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, సత్తు వీరభద్రం, గుగులోత్ నాగవేణి, ఎల్లబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్, సురేందర్, మునియాం మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరప్రతాప్, టోనీ కారేపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షులు ఈసాల ఛాయాదేవి, ఓం ప్రకాష్, బూట్ పాల్గొన్నారు.

# చంద్రబాబును బేషరతుగా విడుదల చేయాలి...



**కారేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**
అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసిన టీడీపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును భేషరతుగా విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాస్తారోకో చేపట్టారు. దీంతో ఖమ్మం ఇల్లందు పట్టణాలకు వెళ్ళే రహదారి మార్గాల్లో వాహనాలు నిలిచిపోయాయి. మండెపూడి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిందన్నారు. అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పనిచేసి నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తూ చంద్రబాబుపై వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేయడం దయ్యాలు వేదాలు వెల్లించినట్లు ఉందన్నారు. తీవ్రమైన ఆర్ధిక నేరాలు చేసి జైలుకు సోయి బెయిల్‌పై వచ్చిన ముఖ్యమంత్రిజగన్ నిజాయింతీ పరులం దరికి దోషులుగా చూపి జైల్‌లో పెట్టించడం సీఎం జగన్ మొండి వైఖరికి నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం జగన్ తెలుగుదేశం పార్టీ నేతలపై ఆరోపణలు చేసి జైలులో పెట్టించడానికి సమయం అంతా వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా జగన్ తన పద్దతి మార్చుకోకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలే ఓటు అనే ఆయుదంతో బుద్ది చెప్తారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ డౌన్ డౌన్ అంటూ నిరసనలో నినాదాలు చేశారు. గంటకు పైగా చేసిన ఈ రాస్తారోకో సందర్భంగా 2వైపులా ట్రాఫిక్ భారీదగా స్థంబించిపోయింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పోలూరి రామారావు, వేములూరి కోటాచారి, కాసాని లక్ష్మీనారాయణ, ఎండి యాకూబ్, దూళిపాళ్ళ భాస్కరరావు, బొడ మంకీలాల్, అలెం వెంకటేశ్వర్లు, గంగరబోయిన శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడ్డే అనంతయ్య, గుజ్జర్లపూడి రాకేష్, చెరుకూరి రామారావు, సాయిని సైదయ్య, దుద్దుకూరు వెంకటేశ్వర్లు, కొత్త తిరుపతయ్య, ఆవుల అంజయ్య, ముప్పారపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పర్యటించిన మదన్‌లాల్



**వైరా, సెప్టెంబర్16, ప్రబాతవార్త:**
వైరా మున్సిపాలిటీలో శనివారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. వర్తక సంఘం అధ్యక్షులు, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ఇంటికెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. 1వ వార్డు కౌనినసలర్ మరికంటి డేడికుమారి పరామర్శించారు. దాల్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షులు నంబూరి మధు ఇంటికెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. రాయల నారాయణరావు ఇంటికెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త చింతనిప్పు వెంకటయ్య ఇంటికెళ్లి ఆయన ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం దారా కృష్ణారావు ఇంటికెళ్లి అన్నదమ్ములను కలిసి అక్కడ తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం బానోతు మదన్‌లాల్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను కలిసిన అనంతరం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోవాలని, ప్రతి ఇంటికి బిఆర్ఎస్ కార్యకర్తలు వెళ్లి కెసిఆర్ సంక్షేమ పథకాలను వివరంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, కొత్తా వెంకటేశ్వరరావు, రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు, వనమా చిన్ని, అప్పం సురేష్, ఏదునూరి శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు, దొంతెబోయిన గోపి, వల్లెపు రాము, యండ్రాతి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

........................................

# యూరియా నిల్వలపై వ్యవసాయ శాఖ ఆరా



**కారేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**
రైతుల అవసరాల మేర యూరియా నిల్వలపూ తగు సమాచారం కోసం శనివారం మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి ఎరువుల దుకాణాలను సందర్శించి పరిశీలించారు. గత 4రోజులుగా కురుస్తున్న వర్షాల క్రమంలో రైతులు సాగుచేసిన పంటలకు యూరియా సరఫరా తగు మొత్తంలో ఉందా...? లేదా...? అని సమీక్షిస్తున్నారు. కారేపల్లి అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల బాలాజీ అగ్రిమాల్ ఫెర్టిలైజర్ షాపు యందు యూరియా నిల్వలపై సమాచారం సేకరించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా యూరియా సరఫరా ఉండేలా చూడాలని ఏవో ఆదేశించారు. రైతుల అవసరాలకు సరఫరా జరిగే యూరియా నిల్వలు ఉండే విధంగా సహకార సంఘంకు 60మెట్రిక్ టన్నులతో పాటు ఇతరత్రా 40మెట్రిక్ టన్నులు మొత్తం 100మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తాము సాగు చేసిన పంటలకు సస్యరక్షణ చర్యలు వ్యవసాయ శాఖ సలహాలతో చేపట్టాలని సూచించారు.

# ముచ్చర్ల లో పైప్ లైన్ రిపేర్ పనులు

**కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ పరిధిలో బీసీ కాలనీలో పైప్ లైన్ రిపేరు పనులను గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ






## సావిత్రమ్మకు నివాళి అర్పించిన మదన్‌లాల్



**వైరా, సెప్టెంబర్16, ప్రబాతవార్త:**
వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో శనివారం జరిగిన తోటకూర సావిత్రమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సావిత్రమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం సావిత్రమ్మ కఉమారులు తోటకూర కృష్ణయ్య, తోటకూర అప్పారావు, తోటకూర భద్రయ్యలను మదన్‌లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో తోటకూర శివయ్య, దూదిపాళ్ళ ప్రసాద్, బాణాల రాఘవ, అయిలూరి కృష్ణారెడ్డి, కొరకొప్పుల నాగార్జున, కొత్తా వెంకటేశ్వరరావు, సాదం రామారావు, గుజ్జర్లపూడి దేవరాజు, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో అదనపు కలెక్టర్ పర్యటన



**వైరా, సెప్టెంబర్16, ప్రబాతవార్త:**
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, శనివారం వైరా పట్టణంలో పర్యటించారు. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా వైరా మార్కెట్‌యార్డ్‌ను ఈవిఎంల గౌడాన్‌గా ఉపయోగించుటకు పరిశీలించారు. మార్కెట్‌యార్డ్ ప్రవేశం, నిష్టమణ, ఈవిఎంల భద్రతపై పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట వైరా తహశీల్దార్ శ్రీనివాసరావు, నాయబ్ రహీం తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్ధిక సహాయం



**కారేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**
కారేపల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కారేపల్లి గ్రామం భరత్ నగర్ కాలనీకి చెందిన మంద సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబానికి వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ రూ. 5వేలు ఆర్ధిక సాయం అంజదేయగా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్, నేతలు శనివారం అందజేశారు. అనంతరం కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జడ్పీటీసీ జగన్‌నాయక్, చెవుల చందు, సీహెచ్ వెంకటేశ్వర్లు, వార్డు నెంబర్లు గంగరబోయిన సత్యం, తొగర్ రమేష్, బొందల నాగమణి, గుగులోత్ శివ, అజ్మీర్, నరేష్, కొడదల కృష్ణ, మైపాపి ఫరయ్య, సోమందల నాగరాజు, అబ్దుల్లా సద్దాం, మణికొండ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ సోమందల రాములు, సోమందల వెంకటేశ్వర్లు, చెవుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు
# రూ. 13.50 కోట్లు విడుదల

### రైతులలో వెల్లివిరిసిన ఆనందం
### ఎమ్మెల్యే సండ్రను సన్మానించిన రైతులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరందించాలని ముఖ్యమంత్రి ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన సత్తుపల్లి మండలం, బుగ్గపాడు, రుద్రాక్షపల్లి గ్రామాల రైతులకు ఎట్టకేలకు ప్రభుత్వం రూ.13. 50 కోట్లు విడుదల చేసింది. ఈ సీతారామ ప్రాజెక్టు పనులు భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించలేదని రుద్రాక్షిపల్లి,, బుగ్గపాడు గ్రామాలకు చెందిన రైతులు గత రెండేళ్ల నుండి ఇట్టి పనులు జరగకుండా నిలుపుదల చేశారు. రైతులకు చెందినటువంటి భూములు ఈ ప్రాజెక్టులో పోవడం వల్ల నష్టపోయారని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గత నాలుగు రోజుల క్రితం హైదరాబాదులో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన సీఎం కేసీఆర్ శుక్రవారం పై గ్రామాలకు చెందిన 118 మంది రైతులకు చెందిన 138 ఎకరాల భూమికి 13.50 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. నష్ట పరిహారం కింద ఎకరాకు రూ. 10.50 లక్షల చొప్పున నిర్వాసిత రైతులకు నేరుగా వారి ఖాతాల్లో జమ కావడంతో పై గ్రామాలకు చెందిన రైతులు ఆనందోత్సాహాలతో శనివారం సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఈ ప్రాజెక్టు కింద మండలంలోని యాతాలకుంట గ్రామానికి చెందిన రైతులకు రావాల్సిన నష్టపరిహారం సుమారు రూ. 15 కోట్లను



త్వరలోనే వారి వారి ఖాతాలలో జమయ్యే విధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. 9, 10, ప్యాకేజీల కింద రావాల్సిన రైతులకు నష్ట పరిహారం చెల్లింపుగాను 10వ ప్యాకేజికి సంబంధించి 13 కోట్లు ఈ రోజు రైతుల ఖాతాలో జమయ్యిందని అన్నారు. మిగతా 9వ ప్యాకేజీకి సంబంధించిన రైతులకు కూడా త్వరలోనే ఏర్పాటు చేయిస్తాని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఈ రెండు గ్రామాలకు చెందిన రైతులు బుగ్గపాడు ప్రారంభం నుండి శివారు పెట్రోల్ బంకు వరకు రైతులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున మేళ తాళాలతో స్వాగతం పలికి ర్యాలీగా వెళ్లారు. అనంతరం పెద్ద ఎత్తున బతుకమ్మను తయారు చేసి మహిళలు ఎమ్మెల్యేతో పాటు ఆ బతుకమ్మ చుట్టూ ఆడి పాడారు. ఈ ప్రదర్శన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ఈ సీతారామ ప్రాజెక్టు కింద భూములు నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.10. 50 లక్షలు ఇచ్చిన ప్యాకేజీ ఎక్కడా ఇవ్వలేదని అన్నారు. ఇతర ప్రాంతాలలో ఎకరాకు రూ.4 లక్షలు మాత్రమే నష్ట పరిహారం



ఇచ్చారని, తాను సీఎం కేసీఆర్ వద్ద కూర్చొని ఈ ప్యాకేజీ 10.50 లక్షలు వచ్చే విధంగా కృషి చేశానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ప్రజల అవ సరాలు గుర్తించి ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని రానున్న కాలంలో మీరు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సండ్ర ప్రజలను కోరారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు కింద నష్ట పరిహారం చెల్లించకపోయేసరికి నిలిపిన పనులు పరిహారం రైతుల ఖాతాలలో జమ కావడంతో ఆగిన పనులు ప్రారంభించడానికి ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, సీఐ. జె.మోహన్‌రావు, సీతారామ ప్రాజెక్టు ఇఇ శ్రీనివాసచారి, డిఇ మోతీలాల్, ఎఇ గఫార్, బీఆర్‌ఎస్ నాయకులు , పట్టణ ప్రముఖులు బొడ్డు శివకుమార్ (శివ), కాకర్లపల్లి సొసైటీ అధ్యక్షుడు తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, సర్పంచ్ కారం జయేందర్‌రావు, ఎంపిటీసీ ఎస్. సుశీల, జెడ్పిటిసి కూసంపూడి రామారావు, ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, పార్టీ ప్రముఖులు, రైతులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశంలో ఋణమాఫీపై గందరగోళం

కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త మండల పరిధిలోని రైతులకు పలు బ్యాంకులలో ఉన్న రైతు ఋణమాఫీపై రైతులకు గందరగోళంగా మారింది. శనివారం ఎంపిపి రఘు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వ్యవసాయ శాఖ అధికారిని నిలదీశారు. మండల పరిధిలోని ఏపిజివిబి, కెనరా, ఎస్‌బిఐ, యూనియన్ బ్యాంక్, కోఆపరేటివ్ బ్యాంక్, సొసైటీల పరిధిలో ఋణాలు తీసుకుని యున్న రైతులకు పూర్తి స్థాయిలో ఋణమాఫీ కాలేదని కొందరికి ఋణమాఫీ అయిందని , మరి కొందరికి ఋణమాఫీ కాలేదని, మరి కొందరికి మెస్సేజ్ వచ్చింది. రైతులు ఎంత మది



తీసుకున్నది, ఎంత మంది అర్హులు, ఎంత అనే జాబితా అధికారుల వద్ద లేనందున సర్పంచ్‌లు అధికారులను ప్రశ్నించారు. తమ తమ జాబితాలు బ్యాంక్ పరిధిలో, అర్హుల జాబితాలో లేనందున సందిగ్ధం వ్యక్తం చేశారు. గొర్రెల పంపిణిలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని పశువైద్య శాఖను ప్రశ్నించారు. అభివృద్ధి కార్యక్రమాలు జరిగే సమయాల్లో ప్రోటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా అధికారులు



వ్యవహరిస్తున్నారని స్థానిక ఎంపిటిసి కొండూరు కిరణ్ అధికారులను ప్రశ్నించారు. మిషన్ భగీరథ నీరు గ్రామీణ ప్రాంతాలకు పూర్తి స్థాయిలో అందటం లేదని మిషన్ భగీరథ అధికారులను ప్రజాప్రతినిధులు శ్రీమన్నారాయణ, ఉప్పు సుబ్బారావు, రావి సూర్యనారాయణ, నందిగామ ప్రసాద్ నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, ఇస్మాయిల్‌లతో పాటు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి

కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త నేడు హైద్రాబాద్ తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని మండల సీనియర్ నాయకులు, తుమ్మల ముఖ్య అనుచరులు లక్కినేని కృష్ణ నివాసంలో వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు అల్పాహార విందులో పాల్గొని, ముఖ్య నాయకులను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో



మండల సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, సంగం రామకృష్ణ, శీలం నారాయణరెడ్డి, కెవిఆర్, యాకుబ్, రంగారెడ్డి, ఏనుగు సత్యంబాబు, ఎంపిటిసి గోపిరెడ్డి, పోట్రు సత్యం, ఉస్మాన్, మంగపతి, దేవళ్ల శ్రీను, దారా రంగా, తురాబ్ అలీ, యనుముల రాము యాదవ్, బత్తుల రాము, షేక్ బాజి, కుక్కా రానా, ప్రభాకర్ చౌదరి, పంతులు, నల్లగట్ల పుల్లయ్య, పరిమి భరత్, ఉస్సేన్, రేపాకుల రామకృష్ణ, కృష్ణ, దామాల సురేష్‌బాబు, కాంగ్రెస్ పార్టీ కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేయండి



కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త హైద్రాబాద్ తుక్కుగూడలో జరిగే ఆదివారం జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేయాలని కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కల్లూరులో శనివారం జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయభేరి సభకు మండలం నుండి వేలాది మంది కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విజ్జిగాని శ్రీలత, మండల నాయకులు వణుకూరి నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోసు వెంకటకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు ఎర్రమల నరసింహారెడ్డి, సీతారాములు, జక్కు కృష్ణ, అంజమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు చేయటం పట్ల కృతజ్ఞతలు



కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త కల్లూరు భవాని నేత్రాలయం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన హైద్రాబాద్ పుష్పగిరి హాస్పటల్ నందు కల్లూరు మండలం యజ్ఞనారాయణపురం గ్రామానికి చెందిన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయటం జరిగింది. ఈ సందర్భంగా భవాని నేత్రాలయం డాక్టర్ నరేష్‌కు యజ్ఞనారాయణపురం సర్పంచ్ రావి సూర్యనారాయణ అభినందనలు తెలిపారు.

## విజయభేరి సభను విజయవంతం చేయండి : మట్టా

పెనుబల్లి రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: హైదరాబాదులోని తుక్కగూడాలో ఆదివారం (నేడు ) జరిగే కాంగ్రెస్ విజయ భేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. మండలంలోని లంకపల్లి గ్రామంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో

డా. మట్టా దయానంద్ మాట్లాడుతూ విజయభేరి సభకు సోనియాగాంధీ, భావి భారత ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గే, ఏసిసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ లు హాజరవుతన్నాని తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తం చేయడానికి అదే విధంగా, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఐదు గ్యారెంటీ హామీలను ఇవ్వబోతున్నారని, అదే విధంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తూ ఈ విజయ భేరి సభకు సత్తుపల్లి నియోజకవర్గ పరిధి నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోసత్తుపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మామిళ్లపల్లి సత్యనారాయణ, దీవెల కృష్ణయ్యా, బొగ్గారపు వెంకటేశ్వరరావు, దొడ్డా శ్రీనివాసరావు, మానుకోట ప్రసాద్, జవ్వాది ఆనందరావు, వేముల కిరణ్, అన్నపురెడ్డి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక బిఆర్ఎస్ ప్రభుత్వం పతనం తప్పదు

## -బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ధ్వజం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అమలు చేస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల బిజేపి పార్టీ ఆధ్వర్యం లో బిజేపి నాయకులు, కార్యకర్తలు, రైతులు శనివారం సూర్యాపేట-ఖమ్మం జిల్లాల సరిహద్దుల్లోని పైనంపలి ్ల గ్రామం వద్ద గల ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ప్లేకార్డులు చేతబట్టి బైటాయించి దాదాపు గంటన్నర సేపు ధర్నా, రాస్తారోకో నిర్వహిం చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకం గా వారు నినాదాలు చేసారు. అంతకు ముందు వారు ప్లేకార్డులతో ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.లక్ష రుణమాఫీని వడ్డీతో సహ అమలు చేయాలని, ప్రధానమంత్రి పసల్‌భీమా యోజన పథకంను రాష్ట్రంలో అమలు చేయాలని, రైతాంగాన్ని మానసికంగా వేధిస్తున్న ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేసి దాని స్దానంలో ప్రత్యామ్నాయ పారదర్శక పోర్టల్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన రుణమాఫీ పథకం అమలు కాక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం ఫసల్‌బీమా యోజన పథకం దేశవ్యాప్తంగా అమలు చేస్తుంటే ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలుకాకుండా అడ్డుపడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి జిల్లా, మండల నాయకులు కోటి హనుమంతరావు, వీరెల్లి లక్ష్మయ్య, సీతారాములు, సూరేపల్లి జ్ఞానరత్నం, రమేష్, గోపి, గోవింద్ లిక్కి నరేష్ , వెంకట్, వీరబాబు, మల్లేష్ , శ్రీకాంత్, నవీన్, వినోద్, రవి, చిన్నప్ప తదితరులు




## తుమ్మల కాంగ్రెస్‌లో చేరిక పట్ల సంబరాలు



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తుమ్మల వర్గీయులు, అభిమానులు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. భాణాసంచా కాల్చి వారు వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం, తుమ్మల వర్గీయులు, అభిమానులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, ముత్తినేని వీరయ్య, మైసా శంకర్, గుడిమళ్ళ మధు, మంకెన వెంకటేశ్వరరావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, కోనేరు కిశోర్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, తలశిల రాధాకృష్ణ, కడియాల నరేష్, గుడిపాటి ముక్కంటి, యెనికె జానకిరామయ్య, చవళం వెంకటేశ్వరరావు, తలశిల గోపాలరావు, మండల కాంగ్రేస్ నాయకులు షేక్.హుస్సేన్, ముక్తాల రామకృష్ణ, దండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో రాక్షస పాలన రాజ్యమేలుతుంది: కరుణాకర్



*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :*

చంద్రబాబునాయుడిని ఏవన్‌గా చూపిస్తూ అక్రమ అరెస్టులు చేయడం జగన్ రాక్షస పాలనకు అద్దం పడుతుందని తెలుగుదేశం పార్టీ పాలేరు అసెంబ్లీని ఇన్‌చార్జ్ కొండబాల కరుణాకర్ అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టు నిరసనగా తిరుమలాయపాలెంలో ర్యాలీ , రాస్తారోకో నిర్వహించారు. కరుణాకర్ మాట్లాడుతూ ఏపీలో ఉన్న జగన్ ప్రభుత్వం రూ. లక్షల కోట్లను అవినీతికి పాల్పడుతూ వందలాది కేసుల్లో నింధితుడిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం అండతోనే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సహకారంతో చంద్రబాబును అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు. 17వ తేదీన ఖమ్మం నగరంలో వేలాదిమందితో బైక్ ర్యాలీ ఉంటుందని పార్టీలకు అతీతంగా చంద్రబాబునాయుడుకి మద్దతుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు నామ ప్రసాద్, కార్యదర్శి ఇస్లావత్ ప్రసాద్, మండల నాయకులు కొప్పుల వెంకటరావు, కోలిశెట్టి బిక్షం, గోకెనపల్లి సత్యం, మల్లిడు నాగేశ్వరరావు, మద్దిని అప్పారావు, షేక్ పాషా, ఉయ్యాల ఉపేందర్, గన్నవరపు నాగరాజు, గొల్లపూడి వెంకన్న, వీరవెల్లి శ్రావణ్, గడిపుడి రాజు, బండారు నాగయ్య, మద్దినేని అప్పారావు, షేక్ రజాక్, ఇస్లావత్ నామ, మద్దిని అప్పారావు, గొర్రెపాటి కృష్ణమోహన్, వంగవీటి కృష్ణమూర్తి, బుల్లికొండ హనుమంతు, దాసరి జనార్ధన్, కనమర్లపుడి రమేష్, నరాటి బాలకృష్ణ, పుసులూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల తయారీ

*కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓజోన్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవడంలో భాగంగా విద్యార్థులు పర్యావరణ రహితమైన మట్టి గణపతి విగ్రహాలను తయారు చేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో చేసే గణపతి విగ్రహాల వలన వాటికి ఉపయోగించే వివిధ రకాల రసాయనాల వల్ల కాలుష్యం కలుగుతుందని తద్వారా అనేక వ్యాధులు వస్తాయని తెలిపారు.గణపతి విగ్రహాల నిమజ్జనం చేస్తే జరిగే జల కాలుష్యాన్ని నివారించాలంటే అందరూ పర్యావరణ రహితమైన మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని సైన్స్ ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్‌రెడ్డి, స్వర్ణలతలు విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు వారు వారు తయారుచేసిన మట్టి గణపతి విగ్రహాలను తమ ఇంటికి తీసుకొని వెళ్ళారు.కొన్ని విగ్రహాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈర్యా, రవికుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్, పద్మ, స్వర్ణలత, గంగ, ప్రసాద్, కృష్ణ, బాబురావు, రాజశేఖర్, కబీర్‌దాస్, రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర పశువైద్య శిబిరం విజయవంతం



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

నాచేపలి ్ల గ్రామం నందు శనివారం నిర్వహించిన గోపాలమిత్ర పశువైద్య శిభిరం విజయవంతమైంది. ఈ పశువైద్య శిభిరంను జిల్లా పశుగణాభివృద్ధి సంస్ధ చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ శిభిరంలో 35 పశువులకు గర్బకోశ వ్యాధుల చికిత్సలు చేసారు. అలాగే, 60 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసారు. 42 లేగదూడలకు నట్టల మందు త్రాగించారు. ఈ కార్యక్రమంలో డాల్డా ఈవో డాక్టర్ కే.కిశోర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్ , ఎంపిటిసి సోంపేరు బాబూ రావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్‌లు జే.శంకరయ్య, ఎం.వెంకటేశ్వరరావు, గోపాల మిత్రలు వెంకటప్రసాదు, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, ఆంజనే యులు, నర్సింహరావు, రాము,నాగేశ్వరరావు,తాజ్‌పాషా,నాగరాజు, పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



*కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కారేపల్లి రూరల్ సిఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్‌ఉత్సవ కమిటిలు,నిర్వాహకులను కోరారు.గణేష్ ఉత్సవాలు,నిమజ్జన వేడుకలలో అనుసరించాల్సిన నిబంధనలపై కామేపల్లి పోలీసు స్టేషన్ ఆవరణంలో శనివారం పోలీసు శాఖ నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు.గ్రామాల్లో ఉత్సవా లను శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూభక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వినాయక చవితి మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టంలు పెట్టవద్దని పెద్ద శబ్దాలు లేకుండా పూజలు నిర్వహించుకోవాలన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.విద్యుత్ పర్మిషన్ కచ్చితంగా తీసుకోవాలని రాత్రి 9గంటలకు మైకులు కట్టివేయాలని కోరారు.వాటిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు.వినాయక మండపాల వద్ద ఏలాంటి చిన్న ఘర్షణ జరిగిన ఉత్సవ కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు.జియో ట్యాగ్ ద్వారా నిరంతర పోలీస్ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీనివాస్,ప్ర పజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, గణపతి ఉత్సవ

## ఎస్సీ వర్గీకరణను సిడబ్ల్యూసిలో తీర్మానం చేయాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

హైదరాబాద్ నగరంలో జరుగుతున్న కాంగ్రేస్ పార్టీ సిడబ్ల్యూసి సమావేశంలో ఎస్సీ వర్గీకరణు చట్టబద్దత కల్పిస్తూ తీర్మానం చేయాలని నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఇంచార్జ్ పొట్టపింజర బాలస్వామి డిమాండ్ చేసారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత బిల్లును కేంద్ర బిజేపి ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నేలకొండపల్లి పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు శనివారం నాటికి అయిదవ రోజుకు చేరాయి. ఈ రిలేనిరాహారదీక్షలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు తోళ్ళ వెంకన్న, వడ్లమూడి ప్రసాదు, బండి కరుణాకర్, పగిడికత్తుల నాగరాజు, మాదాసు వెంకన్న, వడ్లమూడి హనుమంతరావు, పొట్టపింజర రవి, హుస్సేన్, నాగులు, కుక్కల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్‌భవ పై శిక్షణా కార్యక్రమం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



నేలకొండపలి ్ల లోని రైతు వేదిక నందు స్ధానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి, బోదులబండ, వల్లబి, ముదిగొండ పిహెచ్‌సి పరిధిలోని ఆశ కార్యకర్తలకు ఆయుష్మాన్‌భవ ప్రోగ్రాం పై శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నేలకొండపలి ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆయుష్మాన్‌భవ ద్వారా అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, వల్లబి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ధర్మేంద్ర, సిహెచ్‌వోలు జి.దుర్గామల్లేశ్వరి, జి.ధనలక్ష్మీ, హెచ్ఇవోలు చంద్రశేఖర్, వీరన్న, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..

## సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అసలైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఉద్యమ కేంద్రాలైన గోవిందాపురం, బ్రాహ్మణపల్లిలో ముగింపు సభలను శనివారం నిర్వహించారు. ముందుగా చిరునోములలోని తామ్రపత్ర గ్రహీత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకి రామయ్య స్మారక స్థూపానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. గోవిందాపురంలో ఒకేచితిపై ఏడుగురిని వేసి కాల్చి చంపిన అమరుల స్మారక స్థూపం వద్ద, పలు స్మారక స్థూపాల వద్ద కూనంనేని, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావుతో కలిసి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో గోవిందాపురం గ్రామానికి ఓ ప్రత్యేక స్థానముందని ఎందరో అమరులకు జన్మనిచ్చిందని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ, స్వాతంత్ర్య పోరాటాల్లో నాటి ఆర్ఎస్ఎస్ ఏ పోరాటమూ చేయలేదని, విమోచన దినం పేరుతో చరిత్ర వక్రీకరిస్తుందని విమర్శించారు. సాయుధ పోరాటాల్లో పోరాడి ప్రాణాలను అర్పించిన అమరులంతా కమ్యూనిస్టులేనని, ప్రతి గ్రామంలో వారోత్సవాలు నిర్వహిస్తూ అమరులకు నివాళ్లర్పిస్తున్నది కూడా కమ్యూనిస్టులేనన్నారు. ఉమ్మది ఆంధ్రప్రదేశ్ లో కేసీఆర్ తెలంగాణ సాయుద వారోత్సవాలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాని నేడు అధికారంలో ఉన్న కెసిఆర్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరినరత పాఠ్యాంశాల్లో చేర్చాలంటే వెన్నులో వణుకు పుడుతుందని, సమైఖ్యత పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. మహోత్తరమైన చరిత్రకు కమ్యూనిస్టులమైన మనం వారసులమని, ఈ వారసత్వాన్ని నిలబెట్టుకునేందుకు కమ్యూనిస్టులంతా ఐక్యంగా కృషి చేయాలన్నారు. నాటి నుంచి నేటి వరకు సిపిఐ(ఎం) గోవిందాపురంలో కమ్యూనిస్టు భావజాలాన్ని నిలబెట్టినందుకు స్థానిక నాయకత్వానికి, కార్యకర్తలను అభినందించారు. అనంతరం బ్రాహ్మణపల్లి ముగింపు సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచారికి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిందని, ఆ పోరాట వారసులు కమ్యూనిస్టులేనన్నారు. కుల, మతాలతో సంబంధం లేకుండా భూమి కోసం, భుక్తి కోసం జరిగిన చరిత్రను కూడా ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం బిజేపి చేస్తుందని విమర్శించారు. బిజేపి దాని అనుబంధ సంఘాలు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తున్నాయని, కాఇన ఢిల్లీలో జరిగిన జి 20 అంతర్జాతీయ సదస్సులో విద్వేషాలు వద్దు అనే తీర్మానాన్ని ప్రధాని మోడి ప్రవేశ పెట్టి ఆమోదించుకున్నారని ఎద్దేవా చేశారు.

యువత నాటి అమరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం కమ్యూనిస్టు పార్టీలకు చెందిన కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, పాములూరి మల్లిఖార్జున్, పేరుమాళ్లపల్లి ప్రకాశరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ సీనియర్ నాయకులు జక్కానాగభూషణం, సిపిఎం నాయకులు లక్ష్మీపురం సొసైటీ చైర్మన్ మాదినేని వీరభద్రం, లక్ష్మీపురం ఎంపిటిసి జొన్నలగడ్డ సునీత, ఏడునూతల లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, అకెన పవన్, కొంగర రామారావు, పారుపల్లి నరసింహారావు, గుడిదే కృష్ణ, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం అభివృద్ధి కోసం ఒక్క పైసా తీసుకురాని ఎమ్మెల్యే

### -బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు

**భద్రాచలం ప్రభాతవార్త:**

భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తమవమని, అది భద్రాచలం ప్రజలకు తెలుసని, నాలుగు సంవత్సరాల పూర్తి కాలంలో ఒక్క పైసా తీసుకురాని ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది ఒక భద్రాచలం ఎమ్మెల్యే అని మండిపడ్డారు. రాష్ట్రంలో వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలను చూసి నేర్చుకోవాల్సిన దిక్కుమాలిన పరిస్థితి భద్రాచలం శాసనసభ్యుడికి ఉన్నదని, సీడీపీ నిధుల నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ తీసుకొచ్చుకున్నారు. ఈనాటికి స్థానిక ఎమ్మెల్యే గాని, ఈ తెల్ల చొక్కా నాయకులు గానీ ఒక జిల్లా మంత్రిని గాని, ముఖ్యమంత్రిని గాని కనీసం జిల్లా అధికారులను గాని కలిసి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికై ఏనాడు కూడా చర్చించని, దాఖలాలులేవు ఎద్దేవా చేశారు. తొందరలోనే మీ ఎమ్మెల్యేను వారి స్వగ్రామానికి పంపటానికి భద్రాచల ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎమ్మెల్యే వెంట ఉన్న తెల్లచొక్కా నాయకులు ముందుగా గ్రహించాలని, నిదులు తీసుకురాకుండా ఉండటానికి మీరు సిగ్గుపడాలని, కనీసం మీ ఎమ్మెల్యేకు చెప్పరు, మీరు ఎమ్మెల్యేను ఎక్కడికి వెళ్ళనీయరు, ఊర్లో మాత్రం ఎమ్మెల్యే వెంబడి తెల్లచొక్కా వేసుకొని 10 మంది దాకా తిరుగుతారని, ప్రజలకు ఏమైనా చేసారా ముందు మీరు చెప్పండి అని ప్రశ్నించారు. కనీసం రూ.1కోటి నిధులైన తీసుకొచ్చారా, మీకు ఉండాలి సిగ్గు, మాకు సిగ్గులేని పదం మీరు వాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంటుందని, ముందు మీరు గ్రహించండి అని అన్నారు. మాజీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కృషితో మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో భద్రాచలం డివిజన్‌కి రూ.15.50కోట్లు తీసుకొచ్చి దానికి జీవో తీసుకొచ్చి సాంక్షన్ చేసిన ఘనత మా బాలసానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ పత్రిక ప్రకటన ద్వారా మీరు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు, మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, ఎండి.నవాబ్, సీనియర్ నాయకులు పెద్దినేని శ్రీనివాస్, బంబోతుల రాజీవ్, నక్కా ప్రసాద్, చాట్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు చీరలు పంపిణీ చేసిన కాటికాపరులు

**ఖమ్మం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః**

నగరంలోని 32వ డివిజన్ నర్తకి థియేటర్ సమీపంలో ఉన్న కృష్ణుడి గుడి వద్ద కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో సామాజిక సేవలో భాగంగా కాటికాపరులతో కలిసి శనివారం యాచకులకు చీరలు భోజన ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేసి ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ... స్మశాన వాటికలో శవాలకు అంత్యక్రియలు చేసే మాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి దళిత బంధు పథకం కింద అర్హులుగా చేర్చి మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంది వేణు, కొలికపోంగు సైదులు, కె కాశయ్య, పడిశాల వీరస్వామి, ఏపూరి తరుణ్, గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త ః**

ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 2వ ఎస్ఎస్ఆర్-2023పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2వ ఎస్ఎస్ఆర్-2023 ప్రక్రియ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి తనికీలో వేగం పెంచాలన్నారు. 6గురి కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ప్రతి ఇంటి తనిఖీ పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ధరఖాస్తుల క్షేత్ర పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ధరఖాస్తుల క్షేత్ర పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆఫ్ లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తుల ఆన్‌లైన్ చేసి సంబంధిత బూత్ స్థాయి అందికారికి క్షేత్ర పరిశీలనకు అందజేయాలన్నారు. ఎపిక్ కార్డుల ప్రింటింగ్ పురోగతిపై దృష్టి పెట్టాలన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఓటరు ఓటు హక్కు వినియోగించుకోనేలా అవగాహన కల్పించి చైతన్యం తేవాలన్నారు. కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్ డేటా ప్రకారం నూతన వధువులు ఓటు హక్కు కలిగి ఉన్నది. లేనిది... ఉన్నవారు తమ అడ్రస్ మార్పు చేసుకున్నది లేనిది... పరిశీలించి, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గత ఎన్నికలలో ఓటర్ టర్నోవర్ గల పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవోలు జి గణేస్, అశోక్, చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, తహాశీల్దార్‌లు, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికీ న్యాయం చేకూర్చే విధంగా చూడాలి

### -ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

### -ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**



ఏజెన్సీ ఏరియాలో ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన భూములు గాని ఏ ఇతర భూమి సమస్యలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ఆదివాసీ చట్టాలను పకడ్బబందీగా అమలు చేసి నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివాసీ గిరిజనులకు సంబంధించిన చట్టాలపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ఏరియాలో భూములకు సంబంధించిన కోర్టు కేసులు గాని,ఆర్ఓఎఫ్ఆర్ పోడు భూములకు సంబంధించిన కేసులు గాని సంబంధిత ఎమ్మార్వోలు ఆర్ఐలు ప్రత్యేక బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు న్యాయం చేకూర్చే విధంగా చూడాలని, అలాగే పిసా చట్టం, 1/70 యాక్ట్ ప్రకారము ఎల్‌టిఆర్ భూములకు సంబంధించిన వివాదాలు ఎటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందో దానికి సంబంధించిన పూర్తి వివరాలు తప్పనిసరిగా నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. గిరిజనులకు మాత్రం ఎటువంటి భూ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, హెచ్ఎంటిసి అశోక్‌కుమార్, సురేష్‌బాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ పాల్గొన్నారు.